

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 17, మార్చి 2026 16 పేజీలు





# ఆశన్న పలకరింపులో ఆంతర్యమేమిటి..?

## 35 ఏండ్లా సుధీర్ఘ పోరాటానికి స్వస్తి

- లొంగిపోయిన ఆశన్న పై బలమైన ఆరోపణలు
- తుపాకి అప్పచెప్పడం ప్రజా ద్రోహం అంటూ లేఖలు
- ప్రజాదరణ కోల్పోయాం ఆయుధాలు వదిలామన్న ఆశన్న
- నిఘా నీడలోనే ఆశన్న టీం
- బంధుమిత్రులను కలవడంతో చర్చ..?

2లో

వరంగల్ సిటి మార్చి16 ప్రభాతవార్త : మావోయిస్టు పార్టీ సిసి మెంబర్ గా కొనసాగుతున్న ఆశన్న అలియాస్ రూపేష్ పోరాటానికి స్వస్తి పలుకడం తో దేశంలో ఒక్కసారిగా చర్చ కు దారి తీసింది. 35 ఏండ్ల పాటు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పై అనుభవం ఉన్న కాదని తుపాకి అప్పచెప్పి లొంగిపోవడం తో అటు పార్టీ లోను ఇటు ప్రజా క్షేత్రంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఏకంగా మావోయిస్టు పార్టీ కమిటీ మాత్రం వాళ్ళు ప్రజా ద్రోహులు అంటూ ప్రజలకు బలమైన సందేశాలను ఆ సమయం లో లేఖల ద్వారా అందించారు. కాగా ప్రజా సంఘాలు, విప్లవ అనుబంధ సంఘాలగా చెప్పుకుంటున్న వారు సైతం సోషల్ మీడియా లో ఆశన్న లొంగుబాటు పై విమర్శలు గుప్పించడం తో పాటు పలు అనుమానాలను సోషల్ మీడియా లో వ్యక్తం పరిచారు. కాని ఆశన్న మాత్రం అవేవి పట్టించుకోకుండా తనదైన శైలి లో పలు విషయాలను వెల్లడించారు.

# తగలబడి పోతున్న అడవులు...

- కార్చిచ్చుతో అగ్నికి ఆహుతవుతున్న చెట్లు, మూగ జీవాలు
- ఎండ తీవ్రత దృష్ట్యా వాలంటీర్లను నియమించాలని కోరుతున్న ప్రజలు..
- అడవుల్లో నీటి తొట్లు లేక అల్లాడుతున్న మూగజీవాలు..
- వారం రోజుల వ్యవధిలోనే కాళేశ్వరం, బీరసాగర్‌లో కార్చిచ్చు...
- భయాందోళనకు గురవుతున్న స్థానిక ప్రజలు..
- చర్యలు తీసుకోవడంలో అటవీశాఖ విఫలం..!

2లో

మహదేవపూర్, ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా అడవుల్లో కార్చిచున,, వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. వేసవి భానుడి భగభగలకు తెలుగు రాష్ట్రాల్లోని అడవు లు నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న ఎండల తీవ్రతకు అటవీ ప్రాంతాల్లో ఎండుగడ్డి, రాలిన ఆకులు అగ్ని ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా మహదేవపూర్ మండలం లోని కాళేశ్వరం, బీరసాగర్ అడవుల్లో కార్చిచ్చు చెలరేగి మంటలు వ్యాప్తి చెందడంతో అపారమైన వృక్ష సంపదతో పాటు, అనేక మూగజీవాలు సజీవ దహనమవుతున్నాయి.



2లో

## మావోయిస్టు మాజీల కదలికలపై.. ఎన్ఐఏ, ఎస్బి పోలీసుల

# ఆరా..?

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ ప్రభాతవార్త: దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో నిషేదిత మావోయిస్టు పార్టీ నేతలు ప్రభుత్వానికి దాదాపుగా లొంగుబాటు పర్వం పూర్తికావస్తున్న తరుణంలో చాలా సంవత్సరాల క్రితంగా మావోయిస్టు పార్టీలో ఏళ్లతరబడి పనిచేసి, అరెస్టై జైళ్లలో ఉండి బేయిల్‌పై వచ్చినవారు జనజీవన 2లో

## పెద్దమనుషుల ముసుగులో మోసం..

2లో

# ఆశన్న పలకరింపులో ఆంతర్యమేమిటి..?

**35 ఏండ్లా సుధీర్ఘ పోరాటానికి స్వస్తి**

**లొంగిపోయిన ఆశన్న పై బలమైన ఆరోపణలు**

**తుపాకి అప్పచెప్పడం ప్రజా ద్రోహం అంటూ లేఖలు**

**ప్రజాదరణ కోల్పోయాం ఆయుధాలు వదిలామన్న ఆశన్న**

**నిఘా నీడలోనే ఆశన్న టీం**

**బంధుమిత్రులను కలవడంతో చర్చ..?**

**వరంగల్ సిటి మార్చి16 ప్రభాతవార్త :** మావోయిస్టు పార్టీ సిసి మెంబర్ గా కొనసాగుతున్న ఆశన్న అలియాస్ రూపేష్ పోరాటానికి స్వస్తి పలుకడం తో దేశంలో ఒక్కసారిగా చర్చ కు దారి తీసింది.35 ఏండ్ల పాటు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పై అనుభవం ఉన్న కాదని తుపాకి అప్పచెప్పి లొంగిపోవడం తో అటు పార్టీ లోను ఇటు ప్రజా క్షేత్రంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఏకంగా మావోయిస్టు పార్టీ కమిటీ మాత్రం వాళ్ళు ప్రజా ద్రోహులు అంటూ ప్రజలకు బలమైన సందేశాలను ఆ సమయం లో లేఖల ద్వారా అందించారు.కాగా ప్రజా సంఘాలు,విప్లవ అనుబంధ సంఘాలగా చెప్పుకుంటున్న వారు సైతం సోషల్ మీడియా లో ఆశన్న లొంగుబాటు పై విమర్శలు గుప్పించడం తో పాటు పలు అనుమానాలను సోషల్ మీడియా లో వ్యక్తం పరిచారు.కాని ఆశన్న మాత్రం అవేవి పట్టించుకోకుండా తనదైన శైలి లో పలు విషయాలను వెల్లడించారు.గత పది సంవత్సరాల క్రితమే మావోయిస్టు పార్టీ ప్రజాదరణ కోల్పోయిందని అందుకే మేము అడవిని వీడి జనం లోకి వచ్చామన్నారు. మావోయిస్టు సెంట్రల్ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు తో పాటు పలువురు సభ్యుల నిర్ణయం కూడా ఉందని కగార్ ఆపరేషన్ కంటే ముందు పార్టీ లో జరిగిన అంతర్గత సమాచారమని వివరించారు.ఈ లొంగుబాటుల పర్వం కూడా పది సంవత్సరాల క్రితమే నిర్ణయం తీసుకుంటే ఇన్ని వేల మంది మావోయిస్టు ప్రాణాలను కాపాడే వాళ్ళమని లొంగుబాటు సమయం లో తన అభిప్రాయాన్ని వెల్లడించిన విషయం తెలిసిందే.నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు సమక్షంలో పార్టీ తీసుకున్న నిర్ణయాలు పలు విషయాలను, అభిప్రాయ సేకరణ లేఖలను కొందరు కావాలనే దాచి పెట్టారని తెలిపారు.కాని ఒక వైపు ఆశన్న లొంగిపోయిన సమయంలో మావోయిస్టు పార్టీ లో కొనసాగుతున్న కేంద్ర,రాష్ట్ర కమిటీ క్యాడర్ మాత్రం వాళ్ళు ప్రజా ద్రోహులు,కోవర్టు లు అంటూ లేఖలు విడుదల చేశారు.పార్టీ సిద్ధాంతాలు మరిచి ఆయుధాలు అప్పచెప్పడం అనేది సరైంది కాదనే మాట ఇప్పుడు కూడా కొందరు వినిపిస్తునే ఉన్నారు.ఏది ఏమైనా అప్పుడున్న పరిస్థితుల్లో



ఎనుకౌంటర్లు, లొంగుబాటు లతో పాటు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న నుండి దేవ్ జి, దామోదర్ లతో పూర్తిగా మావోయిస్టు పార్టీ నిర్వీర్యం దశకు చేరింది.ఈ నేపథ్యంలో బంధుమిత్రుల పలకరింపుల తో ఆశన్న పై చర్చ తెరపైకి వచ్చింది.

**బందు మిత్రులను కలవడం వెనుక రహస్యం..?**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తక్కలపెల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న,రూపేష్ నిషేధిత పార్టీ గా కొనసాగుతున్న మావోయిస్టు పార్టీ ని వీడి దాదాపు ఐదు నెలలు కావాస్తుంది.ఇంకా నిఘా నీడలోనే ఆశన్న టీం సభ్యులు కొనసాగుతున్నట్లు వినికిడి.ఇలాంటి సమయం లో బంధుమిత్రుల పలకరింపుల పై ఆశన్న వెనుక రహస్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారిందని పలువురు అభిప్రాయం. కాగా చైతన్యం కల్గిన ప్రాంతంగా పేరున్న వరంగల్‌లో బంధుమిత్రుల కుటుంబాలను కలువడం, అమరులకు నివాళి అర్పించడం లాంటి కార్యక్రమాలు ఆశన్న నిర్వహించారు.ఆశన్న టీం తో ఒకప్పుడు నక్సలైట్ లో చేరి ముఖ్య భూమిక పోషించిన ప్రాంతంగా పేరున్న బట్టుపల్లి (తరాలపెల్లి,కాజిపేట,కడిపికొండ)గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్‌తో పాటు కరీంనగర్,ఇతర జిల్లాల నుండి పలువురు పాల్గోనడం,ప్రముఖ రాజకీయ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రజా స్వామ్య వాదులు కలువడం మరింత చర్చ కు దారి తీసే అవకాశం ఉందని అంటున్నారు. నిఘా నీడలో ఉన్న ఆశన్న టీం ఇంతవరకు ఎవరిని కలువలేదు.కాని పార్టీ లోకి చేరడానికి పురుడు పోసిన ఊరు ను కలవడం,తన తో పని చేసినా ఆత్మీయ కుటుంబాల కలయిక తో ఏ మని సందేశం ఇస్తున్నారనేది తెలువాల్సివుంది..?ఒక వేళ లొంగిపోయిన సమయంలో మావోయిస్టు పార్టీ లేఖల ద్వారా ప్రజలకు ఇచ్చిన సందేశం సరైనవి కావని నిరూపించడానికా..?లేక ఆశన్న ప్రజా క్షేత్రంలో తనకంటూ ఒక స్థానం కోసం జన సమీకరణ ను ఏకం చేస్తున్నాడా..?అనేది ఇప్పుడున్న పరిస్థితుల్లో చర్చ సాగుతోంది..?



# మావోయిస్టు మాజీల కదలికలపై..
# ఎన్ఐఏ, ఎస్బి పోలీసుల ఆరా..?

**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్** దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో నిషేదిత మావోయిస్టు పార్టీ నేతలు ప్రభుత్వానికి దాదాపుగా లొంగుబాటు పర్వం పూర్తికావస్తున్న తరుణంలో చాలా సంవత్సరాల క్రితంగా మావోయిస్టు పార్టీలో ఏళ్లతరబడి పనిచేసి, అరెస్టై జైళ్లలో ఉండి బేయిల్‌పై వచ్చినవారు జనజీవన స్రవంతిలో కలిసి బ్రతుకుతూ జీవిస్తున్న వారిపై రాష్ట్రంలో కొద్ది రోజులుగా వారి కదిలకలపై రాష్ట్ర పోలీస్ యంత్రాంగం నిఘా వేసి ఆరా తీస్తున్నప్పటికి ఇటీవల కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన సుమారు 230మంది మాజీ మావోయిస్టులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఇటీవల వరికి నోటిసులు జారీ చేసింది. దీనితో రెండు జిల్లాల మాజీ మావోయిస్టులు ఒక్కసారిగా ఉలిక్కపడ్డారు. గత సంవత్సరం ఆక్టోబర్ 18న మావోయిస్టు అగ్రనేతలు రాంచంద్రరెడ్డి, కడారి సత్యనారయణ రెడ్డి సభను నారాయాఫూర్ సంస్మరణ సభ పేరిట కోహెడలో నిర్వహించారు. ఈ సభకు కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్, సైదాపూర్, వంగర, ముల్కనూర్, మాణిక్యపూర్, భీందేవరపల్లి, ఆకునూరు, ఘన్‌పూర్‌తో పాటు కమలాపూర్, టేకుమట్ల, పర్కాల, వెంకటాపూర్, ధర్మసాగర్, వేలేరు ప్రాంతాలకు చెందిన మాజీ మావోయిస్టులు అధిక శాతం ఈ సంస్మరణ సభలో పాల్గొన్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు ఆధారాలతో సేకరించాయి. ఇందులో సుమారు 230మంది పై చిలుకు మాజీ మావోయిస్టులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) నోటీసులు జారీ చేసింది. ఈ సభలో గాదె ఈన్నయ్యతో పాటు మరికొందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో వారిలో కొందరిపై దేశద్రోహం కేసు నమోదైన విషయం విధితమే. ఈ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ సంస్మరణ సభలో పాల్గొన్న మరికొంత మంది మాజీ మావోయిస్టులకు ఎన్ఐఏ ఈ నెల 25వ తేదిన హైద్రాబాద్‌లోని కానామెంట్ ఎన్ఐఏ బ్రాంచ్ కార్యాలయంలో హజరుకావాలని, వీలు కానీ పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లలో హాజరై సమగ్ర వివరాణ ఇవ్వాలని సూచించారు. ఎన్ఐఏ డిస్పిపి రాహుల్ తేజ ద్వారా బిఎన్ఎస్ఎస్ 179, సిఆర్పిసి 160 సెక్షన్‌ల కింద నోటీసులు జారీ అయ్యాయి. ఈ సంస్మరణ సభకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకు మార్, సోని సోరి, మదన కుమరస్వామి, పినకపాని లక్ష్మారెడ్డి, సురేష్‌కు మార్, సంధ్య, ఆజాద్, పెంటయ్య, రవీందర్, మహ్మద్ హుస్సేన్‌లతో పాటు మరో కొందమంది హజరైనట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**మాజీలు తిరిగి మడమ తిప్పకుండా...**

**జనజీవన స్రవంతిలో.. వారికి బాటలు..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ -1, కగార్ -2లో బాగంగా అనేక రాష్ట్రాలలోని జిల్లాలలో మావోయిస్టు ప్రాంతాలను జల్లెడ పట్టడంతో ఎదురుకాల్పుల్లో అసువులు బాసిన వారు పోగా, మిగిలిన కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకులతోపాటు కింది స్థాయి క్యాడర్, అన్ని స్థాయిల వారు పలు రాష్ట్రాలలో ప్రభుత్వాల ముందు, పోలీసుల ముందు లొంగిపోయారు. ఈ విషయంలో దాదాపుగా లొంగుబాటు పర్వం చివరి అంకానికి చేరుకుంది. పట్టుమని 15రోజులు గడువు కూడా లేకపోవడంతో ఇటీవల లొంగిపోయిన కేంద్ర కమిటీ నాయకులు తిప్పరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, తాను పోలీసుల ముందు లొంగిపోలేదని, ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేసారని ఆయన వెల్లడించడం రాష్ట్రంలో చర్చానీయంశంగా మారింది. ఇప్పుడు ప్రస్తుత పరిస్థితులలో బులెట్ ద్వారా రాజ్యాధికారం రాదని, బ్యాలెట్ ద్వారానే రాజ్యాధికారం కోసం తాము ముందుకు సాగుతామని.. ఇప్పుడు ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై నిషేదం ఎత్తివేయాలని..

మావోయిస్టు పార్టీని రాజకీయ పార్టీగా గుర్తించాలన్న ఆయన మాటలకు ఒక్కసారిగా పాలకప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం దీర్ఘకాలోచనలో పడిపోయింది. మావోయిస్టు పార్టీ ఎప్పుడు అంతరించిపోదని, సజీవంగానే ఉంటుందన్న మాటలు అనేక కోణాలకు దారులు తీస్తున్నాయి. దీనితో కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల సంఖ్యగా అతి స్వల్పంగానే ఉందని పోలీస్ ఇంటలిజన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇంక మావోయిస్టు పార్టీలో అగ్రనేతలు ఒకరిద్దరు లొంగిపోవల్సి ఉంది. ఇది ఇలా ఉండగా ఇటీవల మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు దేవ్‌జీ మాట్లాడిన మాటలకు అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తున్న మాజీ మావోయిస్టులపై దృష్టి సారించింది. వారు ఏం చేస్తున్నారో..? ఏం పని చేసుకుని జీవిస్తున్నారు..? వారి కదలికలు, వారు లొంగిపోయిన సమయంలో ప్రభుత్వం జీవనోపాది కల్పించిందా..? లేదా ప్రస్తుతం వారి స్థితిగతులు ఏంటి.. వారికి భార్య, పిల్లలు, కుటుంబాలు నివాసాలు ఉన్నాయా..? లేవా..? అన్న అంశాలను పోలీసులు పరిగణలోకి తీసుకుని వారి జీవన స్థితిగతులను మెరుగుపర్చడానికి సమాలోచనలు చేస్తున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం. మాజీ మావోయిస్టులను మరికొంత కాలం వరకైన.. ఏవరైన తిరిగి విప్లవం వైపు ప్రేరేపించిన కలలో సైతం అటు వైపు మడమ తిప్పకుండా జనజీవనంలో కలిసి బ్రతికే విధంగా వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం దృష్టి సారించినట్లు తెలియవచ్చింది.



# తగలబడి పోతున్న అడవులు...

**కార్చిచ్చుతో అగ్నికి ఆహుతవుతున్న చెట్లు, మూగ జీవాలు**

**ఎండ తీవ్రత దృష్ట్యా వాలంటీర్లను నియమించాలని కోరుతున్న ప్రజలు..**

**అడవుల్లో నీటి తొట్లు లేక అల్లాడుతున్న మూగజీవాలు..**

**వారం రోజుల వ్యవధిలోనే కాళేశ్వరం, బీరసాగర్‌లో కార్చిచ్చు...**

**భయాందోళనకు గురవుతున్న స్థానిక ప్రజలు..**

**చర్యలు తీసుకోవడంలో అటవీశాఖ విఫలం..!**

**మహదేవపూర్, మార్చి 16, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా అడవుల్లో కార్చిచున,, వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. వేసవి భానుడి భగభగలకు తెలుగు రాష్ట్రాల్లోని అడవులు నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న ఎండల తీవ్రతకు అటవీ ప్రాంతాల్లో ఎండుగడ్డి, రాలిన ఆకులు అగ్ని ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, బీరసాగర్ అడవుల్లో కార్చిచ్చు చెలరేగి మంటలు వ్యాప్తి చెందడంతో అపారమైన వృక్ష సంపదతో పాటు, అనేక మూగజీవాలు సజీవ దహనమవుతున్నాయి. అడువుల్లోని సహజసిద్ధమైన వాగులు, వంకలు ఎఉండిపోవడంతో వన్యప్రాణులు గుక్కెడు నీటికోసం విలవిలలాడుతున్నాయి. అధికారులు సక్రమంగా నీటి తొట్లు ఏర్పాటు చేయకపోవడంతో వన్యప్రాణులు నీటికోసం అనేక తంటాలు పడుతున్నాయి. కార్చిచ్చును అరికట్టడంలో అటవీశాఖ యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సకాలంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది స్పందించకపోవడం వల్ల మంటలు అదుపు తప్పుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎండల తీవ్రత పెరిగే కొద్ది అడవులును రక్షించుకోవడానికి ప్రత్యేకంగా వాలంటీర్లను లేదా అదనపు ఫైర్ వాచర్లను నియమించాలని ప్రజలు, పర్యావరణ ప్రేమికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ అటవీ శాఖ డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ మరియు సుమారు రూ.35 కోట్ల నిధులతో అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 'హీట్ వేవ్ యాక్షణ ప్లాన్-2026'ను ప్రారంభించి, మూగజీవాల మరణాలను అరికట్టాలని ఆదేశించింది. అయినప్పటికీని మహదేవపూర్ మండలంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కార్చిచ్చుతో వన్యప్రాణులతో పాటు అటవీ సంపద అగ్నికి ఆహుతి అయిపోతుంది. ఏది ఏమైనా కానీ అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి కార్చిచ్చు జరిగే ప్రాంతంలో పటిష్ట చర్యలు చేపట్టి అటవీ సంపదను, మూగజీవాలను కాపాడాలని మండల ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# పెద్దమనుషుల ముసుగులో మోసం....

**గీత కార్మికుల భూములు, సంఘం నిధులపై ఆరోపణలు**

**దూర్వినియోగం చేసిన డబ్బులు ప్రముఖుల ఖాతాల్లోకి ..**

**స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భాదిత సంఘం సభ్యులు**

**వరంగల్ క్రైం మార్చి 16 ప్రభాతవార్త** గీత కార్మిక సంఘం భూములు, సంఘం నిధులు కొందరు పెద్ద మనుషుల ఖాతాల్లోకి మరలించారాని భాదిత సంఘం సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాలకు చెందిన గీత కార్మికులు కొంతమంది సంఘం వ్యక్తులపై తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దమనుషుల ముసుగులో ఒక ముఠాగా ఏర్పడి గీత కార్మికుల భూములు, సంఘానికి చెందిన డబ్బులు కాజేసి, వాటి లెక్కలు చెప్పకుండా తప్పించుకుంటూ తిరుగుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై బాధితులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కలిసి తమ సమస్యను వివరించారు. కార్మికుల వినతిని ఆలకించిన మంత్రి, విషయాన్ని స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. బత్తిని హరి అతని ముఠా సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు కార్మికులు సంతకాలు చేసి ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# యుద్ధం తక్షణమే ఆపాలి

**రఘునాథపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :** ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని సిపిఐ పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యుడు,మండల కార్యదర్శి కావటి యాదగిరి కోరారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా సిపిఐపార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావటి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్‌ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సామాన్యుడు సిలిండర్ దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇరుదేశాల మధ్య యుద్ధం ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం లో సిపిఐ



పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, పార్టీ నాయకులు వసుల దానియేల్, జెనిగల అంజయ్య, ముప్పిడి ఎల్లయ్య, గుడ్ల మురళి, భూపపాక ఏలీయా, కృపానందం గుండె సుధాకర్ చాగంటి శ్రీకాంత్ వేల్పుల ప్రవీణ్, గొంగళ్ల వెంకటయ్య, పండుగ మల్లేష్, చేకూరి దయాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### చెరువులో పడిన గొర్రెల కాపరి అదృశ్యం



**తరిగొప్పుల, మార్చి 16 ప్రభాతవార్త :** తరిగొప్పుల మండల సమీపంలోగల కొయ్యడ కుంటలో సోమవారం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య అనే గొర్రెల కాపరి గొర్రెలకు స్నానం చేపిస్తుండగా అకస్మాత్తుగా అదృశ్యమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసు అధికారులకు సమాచారం అందించగా, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వం హామీలన్నీ నెరవేర్చాలి



**తరిగొప్పుల, మార్చి 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు సంక్షేమ హామీలు అన్ని అధికారంలోకి వచ్చి కూడా నెరవేర్చకుండా మోసం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తరిగొప్పుల మండలకేంద్రంలో తాసిల్దార్ మోహిన్ ముస్తాబకు వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని, ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. యువతకు జాబ్ క్యాలెండరు నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు పెన్షన్ల చిరునామా లేదని మండిపడ్డారు. పేదింటి ఆడపడుచులకు అందగా కళ్యాణ లక్ష్మీ ఇచ్చి తులం బంగారం ఇస్తానని మాయ మాటలు చెప్పి ఆడపిల్లలను మోసం చేస్తున్నారన్నారు. దేశానికి వెన్నెముకైన రైతన్నకు రైతు భరోసా ఊసే లేదన్నారు. ప్రజా పాలన అనే నినదించే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి రాం నరసింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, రాజు, భూక్య శ్రీకాంత్, పబ్బోజు రాం బ్రహ్మచారి, జొన్న గొని రాజు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

**దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త**



రైతు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకు కశాయంతో పంటలపై పిచికారి చేస్తే మేలైన పంటలు వస్తాయని వరంగల్ వ్యవసాయ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాములు, నర్సంపేట వ్యవసాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం రైతులు వేదికలో సోమవారం రైతులకు ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారం పెంపు కోసం చెరువు మట్టి వేసుకోవాలన్నారు. రసాయనాల వినియోగంతో భూములు దెబ్బతినడంతో పంటల దిగుబడి తగ్గుతుందన్నారు. మొక్కజొన్న పంటలలో నత్రజని బాస్వరం ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంతో మేలైన పంటలు వస్తాయన్నారు. ఫార్మర్ రిజిస్టర్, పీఎం కిసాన్, మిస్సింగ్ ఫార్మర్ ఇన్ఫర్మేషన్, పంటల నమోదు ఎప్పటికప్పుడు స్థానిక విస్తరణ అధికారులతో అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలన్నారు. ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి సబ్సిడీల పథకాలను రైతులకు వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగుతో తోటలకు ఉన్నటువంటి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్యామ్, ఉద్యానవన శాఖాధికారి జ్యోతి, విస్తరణ అధికారులు రాజేష్, హనుమంతు, విజయ్, రాజేష్ రైతులు పాల్గొన్నారు.

## హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీచేసిన అదనపు కలెక్టర్

**జనగామ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలోని పలు హాస్టళ్లను జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా జనగామలోని ప్రభుత్వ ఎస్సీ డీడీ బాయ్స్ హాస్టల్, టీఎంఆర్‌జేసీ బాయ్స్ హాస్టల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా హాస్టళ్లలోని కిచెన్, స్టాక్‌రిజిష్టర్లు, స్టాఫ్ అటెండెన్స్ రిజిష్టర్‌లను పరిశీలించారు. అలాగే హాస్టల్ నిర్వహణపై, భోజన తయారీ, స్టాఫ్ అటెండెన్స్‌మీద పలు సూచనలను సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్స్, వార్డెన్‌లకు సూచించారు.

## తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌రెడ్డి

**రఘునాథపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండల తహశీల్దార్‌గా బైరెడ్డి రాజేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ కలెక్టర్ ఇటీవల జిల్లాలోని తహశీల్దార్ల బదిలీ చేపట్టగా జఫర్‌గఢ్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న రాజేష్‌రెడ్డి రఘునాథపల్లికి బదిలీ కాగా ఇక్కడ పనిచేసిన ఫణికిషోర్ జనగామ కలెక్టరేట్‌కు బదిలీ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ రాజేష్ రెడ్డిని రెవిన్యూ ఉద్యోగులు, సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి



**తరిగొప్పుల, మార్చి 16 ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య మండల, గ్రామసంఘం ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మా శెట్టి వేణుగోపాల్, కోశాధికారి జిడిగం సుధాకర్, ప్రధాన కార్యదర్శి జీడిగం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు బెజుగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బెజుగం రాజేందర్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ,, డిడిగం కనకయ్య, చొక్కారపు రాజు, గోలి సతీష్, నాగబండి శివశంకర్, బెజగం సత్తయ్య, తుమ్మలపల్లి శివకుమార్, బెజగం రాజు, డిడిగం ప్రదీప్, డిడిగం మహేష్, నాగ బండి రాజు పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త**



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు అందిస్తారన్నారు. జన్మించిన పసిపాపకు మురిపాలు పట్టిస్తే ఆరోగ్య వంతంగా ఉంటారన్నారు. వేసవిలో గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషిత మైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. పుట్టిన పసిపాపకు టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు రజిత, కత్తి సరస్వతి, ప్రభావతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**దేవరుప్పుల, మార్చి 16 ప్రభాతవార్త :** రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం ముస్లిం సోదరులకు ఆ గ్రామ సర్పంచ్ చింత రవి సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయగా సర్పంచి రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ రవి మాట్లాడుతూ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మత గురువు ఇనాయత్ రసూల్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ముస్లిం సోదరులు రాజ మహమ్మద్, మహమ్మద్ ఖలీల్, గౌస్ పాషా, యాకుబ్ పాషా, మహమ్మద్ ఖాజా నసీరుద్దీన్, అబ్బాస్, అజిత్ పాషా, షబ్బీర్, ఇస్మాయిల్, యూసుఫ్ పాషా, ఖలీల్, మౌలానా, పాషా, బీఆర్ఎస్ యువజన నాయకులు చింత శేఖర్, ప్రవీణ్, అరుణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బందారి లక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సోమవారం మృతురాలి కుటుంబాన్ని పిఆర్ మదిరాజ్ సేవా సమితి బాధ్యులు, తాళ్ల రవీందర్, సింగారపు రామకృష్ణ ఆధ్వర్యంలో పరామర్శించికుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మృతురాలి కుటుంబానికి ఒక క్వింటా బియ్యం పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దండు నర్సయ్య, రవి, రాజు, మేక సుమలత, రాజు గంగరబోయిన నిరంజన్, పెసరు రాజన్న, ముద్దరబోయిన రమేష్, మేక అనిల్, సంపత్, కుమ్మరికుంట్ల రాంబాబు, బూమ సంపత్, పొన్నం కొమ్ము య్య, దండు రవీందర్, గంగరబోయిన నవీన్, బండి రమేష్, దండు చిరంజీవి, కొమురయ్య, స్వాతి,సంధ్యారాణి, సిరి, చందన, రిత్విక్ పాల్గొన్నారు.






## ధాన్యం బోనస్ కోసం అన్నదాతల ఆందోళన

**-డిఎస్ఓ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన రైతులు..!**

మల్హర్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన రైతులు సన్నధాన్యం బోనస్ అందకపోవడంతో సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించడం వలన తాము అధిక చీడపీడలను ఆశించే సన్న రకం ధాన్యాన్ని సాగు చేసి అధిక పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి మండలంలోని కొంతమంది రైతుల ఖాతాలలో డబ్బులు జమ కాగా మిగిలిన తమను ఏ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా అధికారులు స్పందిస్తూ ఈనెల 31వ తేదీ వరకు పూర్తిస్థాయిలో బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని రైతులకు సర్ది చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గ్రామానికి చెందిన రైతులు మేనం రాకేష్, కొత్తగొల్ల రాజయ్య, కామ బాపు, ఎండి రాజ్, గోస్కుల రవీందర్, పెంచాల మల్లయ్య, లింగం రాజమల్లు, రేపాల రవీందర్, గొంతుకు సమ్మయ్య , కందుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో మల్టీపర్పస్ వర్కర్‌లకు హెల్త్ క్యాంప్

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, గంగారం గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ సేవకుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న వర్కర్ల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ సమక్షంలో ఈ శిబిరం క్రమశిక్షణతో కొనసాగింది. శిబిరంలో పాల్గొన్న డాక్టర్ సుమన్, మనోరమలు వర్కర్లకు బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు సమగ్ర ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు మల్టీ పర్పస్ వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేందర్, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# చిదినేపల్లి పంచాయతీ సిబ్బందికి శాలువలతో సన్మాన యోగం

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక సన్మానం**

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిదినేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి అంకితమై పనిచేస్తున్న సిబ్బంది కృషిని గుర్తించి ఈ సన్మాన యోగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ సిబ్బంది మధ్య ఉత్సాహాన్ని, బాధ్యతాభావాన్ని మరింత పెంచుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ సిబ్బంది నిత్యం కష్టపడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. 'గ్రామాన్ని పచ్చదనం మరియు పరిశుభ్రతతో నింపడం మన పంచాయతీ యొక్క ముఖ్య కర్తవ్యం అని అన్నారు. సిబ్బంది రోజూ ఈ లక్ష్యం కోసం అలసిపోకుండా పనిచేస్తున్నారన్నారు. వారి సేవలకు ఈ సన్మానం సన్మాన్యులకు' అని అన్నారు. గ్రామంలో హరితహారం, శుభ్రతా అభియానాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి కార్యక్రమాల్లో సిబ్బంది పాత్ర గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించారు. రక్తపోషణ, షుగర్, బీపీ వంటి ప్రాథమిక ఆరోగ్య తనిఖీలతో పాటు వైద్య సలహాలు ఇచ్చారు. ఈ సౌలభ్యం సిబ్బందికి ఆరోగ్య సంరక్షణలో మరింత శ్రద్ధ చూప డానికి సహాయపడుతుందని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్యంగా ఉండటం వల్లే గ్రామ సేవలు మెరుగుపడతాయని సర్పంచ్ ఒక్కసారిగా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించి, గ్రామ అభివృద్ధిని మొదలుపెట్టాలని సర్పంచ్ వెల్లడించారు. చిదినేపల్లి గ్రామ పంచాయతీ ఈ కార్యక్రమంతో మరింత శక్తివంతమవుతుందని, గ్రామవాసుల అభివృద్ధికి కొత్త ఉత్సాహం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఏఎన్ఎం సుజాత, పంచాయతీ సిబ్బంది, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రాయితీపై డ్రోన్ పరికరాలు

**-జిల్లాకు పది కేటాయింపు, ఒక్కో యూనిట్‌కు 4 లక్షల రాయితీ**

**-సహకార, మహిళా సంఘాలకు మొదటి ప్రాధాన్యత**

**-జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు**

మల్హర్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచర్లలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి జె.బాపూరావు మాట్లాడుతూ..వ్యవసాయ రంగంలో యాంత్రికరణలో భాగంగా మొదటి విడతలో జిల్లాకు పొలాలలో పురుగు మందులు పిచికారి చేసే పది డ్రోన్ పరికరాలు మంజూరు అయినట్లు తెలిపారు. మంజూరైన ఒక్క డ్రోన్ పరికరానికి ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయల రాయితీ కలిపిస్తుందని, అదే విధంగా లబ్దిదారునికి ఉపయోగించే విధానంపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి పరికరాలను రైతు ఉత్పత్తిదారుల సంఘం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, స్వయం సహాయక మహిళా సంఘాలకు మొదటి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని వివరించారు. రైతులు డ్రోన్లను వినియోగించుకోవడం వలన తక్కువ సమయంలో ఎక్కువ పంటకు పురుగుమందులు పిచికారి చేసే అవకాశం ఉందని తద్వారా రైతులకు సమయం, శ్రమ వృధా కాకుండా ఉంటుంది కావున రైతులు రాయితీపై అందించే డ్రోన్‌లను సద్వినియోగం చేసుకోవాలని డిఏఓ అన్నారు.

## మానవత్వం చాటుకున్న తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు

మల్హర్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త





మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం శ్రీరాముల శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ పరామర్శించి అంత్య క్రియలలో పాల్గొని పాడె మోయడం జరిగింది. గ్రామంలో ఎక్కడ శుభ, అశుభ కార్యం జరిగిన ప్రజలకు అందుబాటులో ఉంటున్న సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజుల సేవలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ దానపునేని అశోక్ రావు పాల్గొన్నారు.

# విద్యారంగ సంస్కరణలపై ఆకునూరి మురళి నివేదిక సత్య దూరం

**-డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి**

మల్హర్‌రావు, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన డిటిఎఫ్ శ్రేయోభిలాషి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అయిత రాజిరెడ్డి తండ్రి సర్వ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని డెమొక్రటిక్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ టి.సుదర్శనంతో కలిసి పరామర్శించారు. అనంతరం వల్లెంకుంట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యారంగా సంస్కరణల మీద ప్రభుత్వానికి ఆకునూరి మురళి నివేదించిన నివేదిక వాస్తవాలకు దూరంగా ఉండి ప్రభుత్వ మెప్పుకోసం ప్రయత్నించే విధంగా ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు జీతాలు తగ్గించాలని పేర్కొనడం మురళి అవగాహన రాహిత్యమని ఈ ఒక్క విషయం తోనే తెలిపోయిందని పేర్కొన్నారు. దీన్నిబట్టి ఆ నివేదిక దేనికొరకు రూపొందించిందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సంక్షోభం రోజురోజుకు పెరిగిపోతుందని అందులో భాగంగానే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయే విధంగా ప్రభుత్వాల విధానాలు ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మెరుగుపరిచి పర్యవేక్షణ పెంచి ఖాళీగా ఉన్న డిప్యూటీ డిఇఓ, డీఈఓ స్కూల్, డైట్ కళాశాలలో ఖాళీలు నింపుతూ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఒక గది ఉండే విధంగా రూపకల్పన చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. అలాకాకుండా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ అని కొత్త కొత్త పేర్లతో మాట్లాడుతూ పాఠశాలలను మూసివేసే దిశగా విధానాలు ఉంటుంటే వీటి జోలికి పోకుండా మాట్లాడకుండా ప్రస్తుతం ఉన్న పాఠశాలలను క్లోజ్ చేస్తే బాగుంటుందని పిల్లలు తక్కువగా ఉండడం మూలంగా ఖర్చు ప్రభుత్వానికి ఎక్కువ వస్తుందని ఒక తప్పుడు అవగాహనతో మురళి నివేదిక రూపొందించారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్య ఎలా అందుబాటులో ఉంటుందో చెప్పకుండా పరోక్షంగా ప్రైవేటీకరణకు భూతం ఇచ్చే విధంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆకునూరి మురళి నివేదికలను కాకుండా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు విద్యార్థుల సంఘ బాధ్యతలు పేరెంట్స్ కమిటీలతో పాటు విద్యారంగ నిపుణులతో అధ్యయనం చేయించి విద్యారంగాన్ని సంస్కరిస్తే బాగుంటుందని పేర్కొన్నారు.

# చెన్నారావుపేటలో భవన నిర్మాణ కార్మికుడి మృతి

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో చెట్టబోయిన విజేందర్ (32)అనే భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు అతను కొన్ని రోజులుగా హాస్పిటల్లో చికిత్స తీసుకుంటూ అనారోగ్య కారణాల వల్ల ఆరోగ్యం విషమించి సోమవారం మృతి చెందాడన్నారు. మూతనికి భార్య రచన ఇద్దరు కుమార్తెలు వైష్ణవి అక్షయలు ఉన్నారు. కాగా కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు తలకొరివి పెట్టి



అంత్యక్రియలు పూర్తి చేసింది చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడంతో కుమార్తెలు కన్నీరు మున్నీరుగా విలపించారు.

**-పదివేల ఆర్థిక సహాయం...**

కాగా మృతుడు శ్రీ రామ రైతు సంఘం సభ్యుడైనందున సంఘం బాధ్యులు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు 10000/ రూపాయలు దాన సంస్కరాల కార్యక్రమం నిమిత్తం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు మండల మల్లయ్య, కోశాధికారి సతీష్, సంఘ సభ్యులు సతీష్ ఉపేందర్, వీరేంద్రనాథ్ సుదర్శన్ రెడ్డి, సుధాకర్, బక్కన్న, రమేష్, శీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలి

నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త

మల్టీ పర్పస్ ఉద్యోగులకు ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి విజ్ఞాపత్రం పంపించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు ఎంపీడబ్ల్యూ 7 నెలల నుండి వేతనాలు రావడం లేదు దీనివల్ల అనేకమైనటువంటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈనెల 19వ తేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ఎంపీడబ్ల్యూ వర్కర్లు పస్తులుండే ప్రమాదం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం మండల కార్యదర్శి ఓదెల రవి, ఎస్సీఎం అనిల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి



నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో గ్యాస్ సిలిండర్ కు పూలదండలు వేసి, కట్టెల పొయ్యి మీదా వంట చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ యుద్ధ సమయంలో దేశంలో 50 రోజులకు సరిపడా మాత్రమే గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిలువలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతుందన్నారు. ఇందులో కూడా 50 శాతం నిలువలను దేశ సైన్యానికి కేటాయిస్తూ మిగతా 50 శాతం నిల్వలను మొత్తం 140 కోట్ల ప్రజలకు కేటాయించారన్నారు. ఈ నిల్వలు అతివేగంగా తరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలో గ్యాస్ కంపెనీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహ వ్యాపార గ్యాస్ సిలిండర్లను దొరకకుండా బ్లాక్ చేస్తున్నట్టు పరిస్థితులను బట్టి అర్థమవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ డీజిల్ పెట్రోలు నిలువలు తగినంత ఉన్నాయని దేశ ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెబుతున్నప్పటికీ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, మామిండ్ల అయిలయ్య, పిట్టల రామస్వామి, శ్రీహరి, బిట్ల సారంగం, సామల దేవేందర్, సారంగం, నారాయణస్వామి, బాబురావు, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నల్లబెల్లి, మార్చి 16, ప్రభాతవార్త



మండల కేంద్రం ఎంపిపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు లడే రవీందర్ తెలిపారు. ఈ వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారిగా పోదేటి అక్షిత, ప్రధానోపాధ్యాయులుగా హిమబిందు, ఉపాధ్యాయులుగా మనస్విత్, అంజి, మనోహర్, మణి, హర్షవర్ధన, షైనీ, పల్లవి, అభయ్, అభినయ్, అర్జున్, అశ్వత్, గౌతమ్, భానుశ్రీ, అద్వైత్లు వ్యవహరించి పలువురును ఆకట్టుకున్నారు. ఈ కార్యనరకమంలో ఉపాధ్యాయులు రాంబాబు, శోభారాణి, భద్రినాథ్, మోనిక, రవికుమార్, ఏపీసీ చైర్మన్ కనకం అనూషలు పాల్గొన్నారు.

## సాయిరెడ్డిపల్లిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని సాయిరెడ్డి పల్లి గ్రామంలో 5లక్షలు రూపాయలతో సి సి రోడ్డు పెద్దిరెడ్డి ఇంటి నుండి శ్యామల కృష్ణ రెడ్డి ఇంటి వరకు రోడ్డు పనులకు టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, సర్పంచ్ బందారుపల్లి వినయ కు మారి, శ్రీనివాస్ రావు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, బిచ్చ నాయక్, మెడిద సంజీవ రెడ, పెండ్లి రవి, పాల్గొన్నారు.

## బోజేర్వు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని బోజేర్వు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా పాఠశాల నిర్వహణ బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ మాట్లాడు తూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంత గానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పాత్రల్లో ఒదిగి పోయి విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ గర్వకారణమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్, పరమేశ్వర్, రాజు, విజేందర్, శ్వేతా శ్రీ, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్‌కు ఏర్పాట్లు పూర్తి

## -ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

నర్సంపేటలో నేడు నిర్వహించనున్న రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ ఇష్యూస్ అండ్ ఛాలెంజ్స్ ఇన్ క్రాప్ ఇంప్రువ్మెంట్ అనే అంశంపై జాతీయ సెమినార్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. ఈ సెమినార్ నిర్వహణకు రూసా స్పాన్సర్‌షిప్ అందించడం విశేమని, కళాశాలలో సభా వేదిక, అతిథుల స్వాగతం, పాల్గొనే అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల కోసం అవసరమైన సౌకర్యాలు సమకూర్చబడ్డాయన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సదస్సు కు చీఫ్ పేట్రన్ దేవసేన కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్,ఆర్జేడీ ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్, ఆర్జేడీ జోన్ బాల భాస్కర్, రూసా డైరెక్టర్ సౌందర్య జోసెఫ్ రానున్నారని. కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదను ఆహ్వానించమని సదస్సుకు మూడు రాష్ట్రాలకు సంబంధించిన ఉపన్యాసకులు, ప్రముఖ వక్తలు పాల్గొంటున్నారని వందకు పైగా పరిశోధన పత్రాలు సమర్పనకు ఉన్నాయని నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. సెమినార్ నిర్వహణ కార్యదర్శి డా.రాంబాబు మాట్లాడుతూ జాతీయ సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని కమిటీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. పాల్గొనే వారు కార్యక్రమ మార్గదర్శకాలను పాటిస్తూ సమయానికి హాజరుకావాలని, సెమినార్ శాస్త్రీయ చర్చలకు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల అధ్యాపకులు, నిర్వాహక బృందం, సిబ్బంది సహకారంతో విజయవంతం కానుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నీటి సంపులో పడి వృద్ధురాలి మృతి

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త

నీటి సంపులో పడి వృద్దురాలు మృతిచెందిన సంఘటన మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిరాల బుచ్చమ్మ(85) అనే వృద్దురాలు గత కొంత కాలంగా వృద్దాప్యంతో, పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా ఆదివారం మధ్యాహ్నం సమయంలో కళ్ళుతిరిగి ఇంటిపక్కన గల సంపులో పడి మృతిచెందినట్లు కొడుకు మద్దిరాల సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త




చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు యుద్ధ సమయంలో కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా గ్యాస్ ధరలను పెంచుతూ మోడీ ప్రభుత్వం తీసుకున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐటీయూసీ మార్కెట్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్దానికి రెండు రోజుల ముందు అమెరికా సూచన మేరకు ఇజ్రాయిల్ పర్యటించి నెతన్యాహుతో మాట్లాడిన మోడీ ఆ విషయాలను దేశ ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. మరో 15 రోజులు యుద్ధం జరిగితే భారతదేశంలో పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు అల్లకల్లోలం అవుతాయన్నారు ఇప్పటికైనా మోడీ మేలుకొని కార్పొరేట్ కంపెనీలు ఏజెన్సీలు బ్లాకు చేయకుండా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపల్లి మునేశ్వర్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంత్ రెడ్డి, గుగులోతు నరసింహ, బొంత కొమురయ్య, అరిగెల రాజు, పిట్టల వీరస్వామి, సుంకరి సదయ్య, సాంబయ్య, ఐలయ్య, కొప్పుల రవి, పల్లకొండ మల్లయ్య లు తదితరులు పాల్గొన్నారు

## మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ నర్సంపేట ఉన్నత పాఠశాలలో నర్సంపేట మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలను ప్రారంభించినట్లు నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య తెలిపారు. ఈ ఎంపికలలో మండలంలోని మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. మండల స్థాయిలో సెలక్షన్ అయిన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 27వ తేదీన జరుగు జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో పాల్గొంటారని వరంగల్ డిస్ట్రిక్ట్ ఎస్‌టీఎఫ్ఐ సెక్రటరీ ఎస్ సారంగపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ స్వామి, శ్రీలత, స్థానిక ఫిజికల్ డైరెక్టర్ కోట రాంబాబు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పశువులను రక్షించుకోవాలి

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త



పశువులను రక్షించుకోవాలని పశువైద్యాధికారి బాలాజీ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు వ్యాదులు రాకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పశు సంపదను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోగుల శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పావని, గోపాలమిత్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

## బాలల హక్కుల సంరక్షణ అందరి బాధ్యత

## : అదనపు కలెక్టర్ సంపత్‌రావు.






**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలో బాలల హక్కుల సంరక్షణకు జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్‌రావు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ అధికారిణి అధ్యక్షతన సమావేశం నిరనవహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 14 మంది జిల్లా అధికారులు సభ్యులుగా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. మండల, గ్రామ, వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం చేస్తూ బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పిల్లలందరూ పాఠశాలకు వెళ్లేలా చూడటం, బడి మానేసిన వారిని తిరిగి చేర్పించడం, బాల్యవివాహాలు, బాల కార్మికత్వంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు బాలల పరిరక్షణ విభాగం, బాలల సహాయ కేంద్రాల సేవలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ కమిటీ సభ్యులతో కలిసి అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

---

# ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం ఇవ్వాలి

## అదనపు కలెక్టర్ సంపత్‌రావు ఆదేశం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 46 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలు 13, ఇందిరమ్మ ఇళ్లు 4, పెన్షన్లు 6, ఉపాధి కల్పన 6, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

# గంగారం పంచాయతీలో ఇంటి పన్నుల 'గోల్‌మాల్' పై చర్యలేవి..?

### -ప్రజావాణీలో ఫిర్యాదు చేసిన కదలని యంత్రాంగం..

### -సామాజిక కార్యకర్త చల్ల శేఖర్

### -కార్యదర్శి అక్రమాలపై జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్

**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నట్లు సామాజిక కార్యకర్త చల్ల శేఖర్ సోమవారం ప్రకటనలో పేర్కోన్నారు. ప్రజల నుండి వసూలు చేసిన పన్ను డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయన్నారు. గంగారం పంచాయతీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రజా ధనాన్ని దారి మళ్లించారని సామాజిక కార్యకర్త చల్ల శేఖర్ ఆరోపించారు. గతంలో జరిగిన 'ప్రజావాణి' కార్యక్రమంలో గంగారం గ్రామపంచాయతీలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ప్రజల నుండి ఇంటి పన్నులు వసూలు చేసి, వాటిని రికార్డుల్లో చూపకుండా సొంతానికి వాడుకున్నారని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. అయితే, ఫిర్యాదు చేసి ఇన్ని రోజులవుతున్నా అధికారుల నుండి కనీస స్పందన లేకపోవడం గమనార్హం అపి అన్నారు. సాధారణంగా ప్రభుత్వ నిధుల్లో అవకతవకలు జరిగితే తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి న అధికారులు, ఈ విషయంలో 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులకు రాజకీయ అండదండలు ఉన్నాయా? లేక ఉన్నతాధికారుల ప్రోద్బలంతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయా? అన్న అనుమానాలు బలపడుతున్నట్లు ఉందన్నారు. 'ప్రజల నుండి వసూలు చేసిన ప్రతి పైసా ప్రభుత్వ ఖాతాలోకి వెళ్లాలి. కానీ ఇక్కడ బహిరంగంగానే అక్రమాలు జరుగుతున్నా విచారణ చేయకపోవడం విచారకరం. ఇది ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోంది' అని చల్ల శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

---

# సర్వే నంబర్ 199 రైతుల సమస్యపై మంత్రి శ్రీధర్‌బాబు సానుకూల స్పందన..

### -పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుకై తహశీల్దార్‌కు ఆదేశాలు..!



**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త** చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిదినేపల్లి శివారులో గల సర్వే నంబర్ 199 భూములకు సంబంధించి రైతులు గత కొంతకాలంగా పట్టాదారు పాసుపుస్తకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దీర్ఘకాలిక సమస్యను రైతులు చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుని సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి నేతృత్వంలో రైతులు కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సర్వే నంబర్ 199లో ఉన్న తమ భూములకు కొత్త పట్టా పాసుపుస్తకాలు రాకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు, రుణాలకు దూరమవుతున్నామని మంత్రికి వివరించారు. రైతుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, వెంటనే అక్కడే ఉన్న కాటారం తహశీల్దార్‌తో మాట్లాడారు. ఈ సమస్యను తక్షణమే పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు పట్టా పాసుపుస్తకాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి సానుకూల నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మంత్రి శ్రీధర్‌బాబుకు చిదినేపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి, సమస్యల పట్ల వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు ముత్యాల శంకరయ్య, బౌతు వెంకటస్వామి, బాల్నే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

---

# విశ్వబ్రాహ్మణ సంఘం ఘన ఆధ్వర్యంలో సన్మానం

**కట్టంగూర్, మార్చి 16, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలం విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తిరుమలగిరి మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ ఏమోజు గోవిందమ్మా రవీందర్ ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విశ్వనాథుల జానా చారి, పెద్ద జానయ్య, వెంకటేష్, సంతోష్, ఉప్పలయ్య, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

---

# ములుగు వార్త

# హెచ్‌టీ సర్వీసులకు సింగిల్ విండో.. మంజూరు వేగవంతం

## .ఎస్ఈ ఎ. ఆనందం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** హెచ్‌టీ విద్యుత్ సర్వీసుల (11 కేవీ, 33 కేవీ, పై వోల్టేజ్) మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను అమలు చేస్తున్నామని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ..ఏ. ఆనందం తెలిపారు. ఇప్పటివరకు ఈ విధానం ద్వారా 6 హెచ్‌టీ సర్వీసులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వినియోగదారులు టిజిఎన్పిడిసిఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో దరఖాస్తు నమోదు చేస్తే కొత్త యు ఐ డి నంబర్ రూపొందుతుందని చెప్పారు. ఆ దరఖాస్తులు సంబంధిత సర్కిల్ డాష్‌బోర్డ్‌లో కనిపించి ఏడిఈ ,కమర్షియల్ అధికారులు ప్రతిరోజూ మానిటర్ చేస్తారని వివరించారు. 11కేవీ దరఖాస్తులు రెండు రోజుల్లో పరిశీలించి ఫీజిబిలిటీ నివేదిక అందజేస్తారని, సాధ్యం కానప్పుడు కారణాలను ఎస్ఎంఎస్ ద్వారా వినియోగదారులకు తెలియజేస్తారని తెలిపారు. 33కేవీ, అంతకంటే పై వోల్టేజ్ దరఖాస్తులు కార్పొరేట్ కార్యాలయం, టీజీ ట్రాన్స్కో ద్వారా పరిశీలించి అనుమతులు ఇస్తారని చెప్పారు. ఈ వ్యవస్థతో ఆఫీసులకు తిరగకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్థితి తెలుసుకునే సౌకర్యం అలాగే పారదర్శకత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# షెడ్యూలు కులాల వారికి స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

## మార్చి 17 నుంచి 24 వరకు నమోదు అవకాశం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి మరియు వ్యక్తిగత రుణ పథకాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళిక అమలులో భాగంగా మార్చి 17 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు బ్యాంకు అనుసంధానంతో స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు మీసేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా నమోదు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో సంస్థ ద్వారా లబ్ధి పొందినవారు, దళిత బంధు పథకం లబ్ధిదారులు అర్హులు కాదని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా పంతకాని సడవలి

**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త**

మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ సోమవారం కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరంను నియమించారు. కాటారం డివిజన్ బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ప్రధాన కార్యదర్శిగా దుబ్బపేట సర్పంచ్ భూక్య రవీందర్ నాయక్, ఉపాధ్యక్షుడిగా స్థంభంపల్లి(పీపీ) సర్పంచ్ జంగిడి కీర్తనలను నియమించినట్లు ప్రకటనలో పేర్కోన్నారు. ఈసందర్భంగా కాటారం డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు నూతనంగా నియామకమైన కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు భరోసా వెంటనే చెల్లించాలి

## సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి...



**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని, సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సభ నిర్వహించారు. ఈ సభకు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతూ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఎకరాకు 15 నుంచి 20 బస్తాలు మాత్రమే పండించారని తెలిపారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతాంగం ప్రభుత్వ ప్రైవేటు అప్పుల ఊబిలో కూరుకుపోయారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అరకొర రైతు భరోసా రైతులకు కొంత ఊరట ఇస్తుందనుకున్నా కానీ ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా వేయకుండా రైతుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. గత రబీ సీజన్లో వడగళ్ల వానతో రైతాంగం పూర్తిగా నష్టపోయారని ప్రభుత్వం రైతులకు కనీసం నష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేని యడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతు భరోసా జమ చేసే వరకు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి., కావ కోటేశ్వరరావు, సోలపురం రాజు రెడ్డి, గుండు లెనిన్, నిమ్మల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించాలి క్షేమంగా ఇంటికి చేరుకోవాలి

## పసర రెండవ ఎస్సై నాగరాజు.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే క్షేమంగా ఇంటికి చేరుకుంటారని పసర రెండవ ఎస్ ఐ నాగరాజు అన్నారు. సోమవారం నాడు గోవిందరావుపేట, చల్వాయి, లక్నవరం వెళ్లే క్రాస్ రోడ్ లో గ్రామాలలో ఉన్న యువకులకు, గ్రామ ప్రజలకు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ ని బంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్, అలైవ్ కార్యక్రమం రోడ్డు భద్రత లో భాగంగా వాహనదారులకు, గ్రామాలలో ప్రజలకు, యువకులకు, అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బా ధ్యత ఎంతో కీలకమన్నారు. ట్రాఫిక్ నియమా లు పాటించడం చట్టపరమైన బాధ్యతే కాదని, మన కుటుంబాల భద్రతకు సంబంధించిన అంశమన్నారు. రోడ్డు భద్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపకుండా, ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటిస్తే ఇంటికి సురక్షితంగా చేరుకోవ్చని ఎస్.ఐ.నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. కాంతారావు, నరోత్తం రెడ్డి, మరియు సిబ్బంది, గ్రామాలలో యువకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకుకు ఎంపికైన విద్యార్థులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 16;



జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ముగ్గురు బాలురు ముగ్గురు బాలికలు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ తరగతిలో ప్రవేశాలకు క్రీడ పాఠశాలల ఎంపిక కోసం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో పలు పోటీలు నిర్వహించి ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని ఈ ఎంపిక కార్యక్రమంలో స్థానిక పీడీలు పద్మశ్రీ, మున్వర్ మరియు గణేష్ ,కోచ్ హుస్సేన్ లు పోటీలు నిర్వహించార న్నారు. ఈ పోటీలలో బాలుర విభాగం లో 1. డి . జయ్, 2. భాను ప్రకాష్, 3.రాజా రిషిత్, బాలికల విభాగం లో 1. పి రిషిత, 2. పి నంధిత, 3. పి హాసిని లు ఎంపికైనారని ఆయన తెలిపారు .

# దుస్తుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని బర్దిపూర్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన దుస్తువుల కిట్లను ముస్లిం సోదరి, సోదరీమణులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం సాగర్, ఉప సర్పంచ్ భీంకర్ అఖిలేష్, సికిందర్, వహీద్, హుస్సేన్, అజీమ్, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి..

-అంబేద్కర్ యువజన సంఘం అడ్హాక్ కమిటీ మండల అధ్యక్షుడు ఇసునం మహేందర్

-విలాసాగర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక



**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త** కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అడ్హాక్ కమిటీ అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఉత్సాహవంతులైన యువకులను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మంచినీళ్ల స్వామి రాజు, గౌరవ అధ్యక్షుడిగా షేక్ కలీం నియామకమయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా బన్నీ, కోశాధికారిగా అరవింద్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా మధుకర్, రఘుపతి, సురేష్, రాకేష్, రాజు మరియు అజయ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల అడ్హాక్ కమిటీ అధ్యక్షుడు ఇసునం మహేందర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు కంకణబద్ధుడై పనిచేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆయన గొప్పతనాన్ని, ఆశయాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి యువత ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళిత సంఘాల నాయకులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

గోవిందరావుపేట ప్రభాతవార్త



ఉప్పుగల్ గ్రామానికి చెందిన తాటి రాజు తన సెల్ ఫోన్ గోవిందరావుపేట మండలంలో గత మూడు నెలల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో, పసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీ.ఈ.ఐ.ఆర్. పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి దానిని దొరకబట్టారు. కాగా బాధితుడికి ఆ ఫోన్‌ని పసర ఎస్. ఐ. సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా పసర ఎస్.ఐ.తాజుద్దీన్ మాట్లాడుతూ, ఎవరైనా సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా.. దొంగతనానికి గురైనా, ఆ ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలని, పసర ఎస్. ఐ. కోరారు.

# రైతుబంధు రైతులకు అందేనా...?

## బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు నిధులు ఇప్పటికీ విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక రైతుబంధు నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ కాలేదన్నారు. యాసంగి సాగు పనులు ముగిసే దశకు చేరుకున్నా పెట్టుబడి సాయం అందక రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఉన్న సమయంలో రైతులకు సకాలంలో రైతుబంధు నిధులు, ఎరువులు అందేవని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఏడాదికి రూ.15 వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి, ఎన్నికల తర్వాత రూ.12 వేలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. వ్యవసాయ పనుల సమయంలో డబ్బులు అందక రైతులు అధిక వడ్డీకి అప్పులు తీసుకుని వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా మొర్రి రాజు యాదవ్ హెచ్చరించారు.

# వాహనాలు తనిఖీ చేసిన పసర ఎస్.ఐ.

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర 163 జాతీయ రహదారి, అలాగేపసర మేడారంరహదారిలో వచ్చే వాహనాలను ఈ పరిపాలనలో భాగంగా ఎస్.ఐ. తాజుద్దీన్ సోమవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే, తల్లిదండ్రుల పై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం వాహనాలను తనిఖీలు చేశారు.




# మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే చమురు సంక్షోభం

**అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతోనే యుద్ధం**
**పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను కేంద్రం నియంత్రించాలి**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
**హనుమకొండలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా**

మార్చి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం నెలకొందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు నెలకొన్న సంక్షోభం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల యొక్క ప్రత్యక్ష ఫలితం అన్నారు. అలాగే అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతోనే యుద్ధం కొనసాగుతుందని, యుద్ధాన్ని నివారించడానికి భారత్ తో సహా ప్రపంచ దేశాలు కృషి చేయాలని అన్నారు. భారత దేశం చమురు కొనుగోలు చేయడానికి అమెరికా సహా ఏ దేశం అనుమతి అవసరం లేదని, ఈ విషయంలో భారత దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మోతె లింగారెడ్డి, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, ఎదునూరి వెంకట్రాజం, మునిగాల భిక్షపతి, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, మాలోత్ శంకర్ నాయక్, కొట్టె వెంకటేష్, అదరి రమేష్, వేల్పుల సారంగపాణి, కండె నర్సయ్య, గుంటి రాజేందర్, కామెర వెంకట రమణ, అలువాల రాజు, యాళ్ళ సంజయ్, లకవత్ లక్ష్మీ, భూక్యా స్వరూప, గోకాల రాజయ్య, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు

హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.

తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం గాంధీజీ ప్రసాదించిన సత్యాగ్రహం, ఆత్మనిగ్రహం, చిత్తశుద్ధి, క్రమశిక్షణే ఆయుధాలుగా అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ఆత్మార్పణ ద్వారా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములుయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. హసన్ పర్తిలోని స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నాగమల్ల మాధవ శంకర్ అధ్యక్షతన జరిగిన అమరజీవి 125 వ జయంతి వేడుకలకు రాజేశ్వర్ రావు విచ్చేసి ముందుగా అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలం కేటాయించి 58



రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఈ రోజు ఆవిష్కరించడం, స్మృతివనం, మెమోరియల్ బిల్డింగ్, మ్యూజియం, మినిథియేటర్, ఆడిటోరియం ఏర్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి అప్పని రమేశ్ మాజీ అధ్యక్షులు నాగమల్ల సుధీర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి,మంచెన శ్యాం సుందర్, అప్పని శంకర్, సంద్రు నటరాజ్, గౌరిశెట్టి వెంకన్న, అనుగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

కాజీపేట్మండల్మార్చి16(ప్రభాతవార్త)



వర్ధన్నపేట,శాసనసభ్యులు,కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 44 డివిజన్ నగరం కొత్తపల్లిలో ఏదెల్లి.వెంకటమ్మ నూతన గృహప్రవేశం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన.ఇందిరమ్మ ఇండ్లు పేదింటి కలలను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి,అనుముల.రేవంత్ రెడ్డికి వర్ధన్నపేశాసనసభ స్యులు,కె.ఆం.నాగరాజుకి ధన్యవాదములు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 44 డివిజన్ అధ్య క్షులుకా ంటెస్ట్.కా ర్పొరేటర్ ,రాజారపు.స్వామి,కాజీపేట మండల అధ్యక్షురాలు, యకులు.పో లేపాక.వెంకట స్వామి,నాగపురి యుగేందర్ ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడు సిలువేరు కరుణాకర్ కొత్తపల్లి గ్రామ అధ్యక్షురాలు పోలెపాక పుష్ప మణికంఠ హేమలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్లలో చేతి పంపుల మరమ్మతులు

ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 16

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో కొన్ని రోజులుగా పనిచేయకుండా ఉన్న చేతి పంపులను సోమవారం మరమ్మతులు చేశారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.గ్రామంలోని ఎస్సీ కాలనీ మాలవాడలో ఒకటి, బీసీ కాలనీలో ఉన్న మరో చేతి పంపును గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల బోర్ మెకానిక్ రాజకుమార్, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి మరమ్మతులు చేశారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా విక్రయం.. వ్యక్తి అరెస్ట్

**రూ.1100 విలువైన ప్యాకెట్లు స్వాధీనం**

ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 16



ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా, పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ తెలిపారు.హెడ్ కానిస్టేబుల్ జి. నర్సింగా రావు సమర్పించిన నివేదిక ప్రకారం, సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన తన సిబ్బంది ఎన్. రవీందర్, ఆర్. ప్రవీణ్ కుమార్ కానిస్టేబుళ్లతో కలిసి తిరుమలగిరి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు తిరుమలగిరి గ్రామానికి చెందిన ఇర్రద్ద కుమారస్వామి అనే వ్యక్తి తన కిరాణా దుకాణంలో ప్రభుత్వం నిషేధించిన అంబర్ గుట్కా పొగాకు ప్యాకెట్లను విక్రయిస్తున్నట్లు తెలిసింది.దీంతో వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దుకాణాన్ని తనిఖీ చేయగా, దుకాణంలో రూ.1100 విలువైన నిషేధిత అంబర్ గుట్కా పొగాకు ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఇద్దరు పంచులను పిలిపించి విచారణ జరిపారు.విచారణలో కుటుంబాన్ని పోషించేందుకు సరిపడా ఆదాయం లేకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు నిషేధిత గుట్కా, అంబర్ పొగాకు ప్యాకెట్లను కొనుగోలు చేసి అవసరమైన వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు సిఐ తెలిపారు.దుకాణంలో లభించిన నిషేధిత పొగాకు వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గుది బండగా మారిన గ్యాస్

( పరకాల ప్రభాతవార్త )

ఇరాన్ అమెరికా యుద్ధము ప్రభావం వలన చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం సాగించే వారి పైన గ్యాస్ ప్రభావం పడడంతో వ్యాపారాలు మూసుకొనే పరిస్థితి ఏర్పడింది. పరకాల పట్టణంలోని టీ, టిఫిన్ సెంటర్లు ఎక్కువగా నడుస్తాయి. గ్యాస్ దొరకకపోవడం ఏమి చేయలేక షాపులను మూసుకొనే పరిస్థితి ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు. బ్లాక్ మార్కెట్లోకి వెళ్తే 5000 రూపాయలు సిలిండర్ ధఅడుగుతున్నారని వాటిని కొనుగోలు చేసే స్తోమత లేక పోవడంతో ఏమి చేయలేక గత్యంతరం లేక షాపులను బందు చేస్తున్నట్లు తెలిపారు. హాస్టల్లో కూడా విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ బంద్ చేసి భోజనం మాత్రమే పెట్టాల్సిన పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. యుద్ధము ఉన్నన్ని రోజులు గ్యాస్ ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు.

## ప్రజా సేవారత్న అవార్డు అందుకున్న మార్త బిక్షపతి

పరకాల మార్చి 16 (ప్రభాత వార్త )



పరకాల పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు మార్త బిక్షపతి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన 18వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ సేవా రత్న జాతీయ అవార్డును తెలంగాణ ప్రభుత్వ అడ్వైజరీ బోర్డు సభ్యులు దరువు ఎల్లన్న అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్ ల ఆధ్వర్యంలో అందజేశారు.ఆదివారం ఆయనకు అవార్డును అందజేశారు. తన సేవలను గుర్తించి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మార్త బిక్షపతి బహుజన సాహిత్య అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల పద్మశాలి సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## వేలేరు లో మెగా హెల్త్ క్యాంప్

ధర్మసాగర్ /వేలేరు (ప్రభాతవార్త):



ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వేలేరు మండల కేంద్రంలో స్పెషాలిటీ వైద్యులతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి, అదనపు డీఎంహెచ్ఓ ప్రదీప్, సర్పంచులు అశోక్, మనోజ్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన జిల్లా డీఎంహెచ్ఓ, అదనపు డీఎంహెచ్ఓ, స్థానిక మెడికల్ ఆఫీసర్ నవీన్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు శ్రీకర్, రమేష్, జీపీ కార్యదర్శి రవికుమార్, వైద్యులు, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు, నిరుద్యోగ భృతి ఇవ్వాలి

## ఎమ్మార్వోకు వర్ధన్నపేట బిజెపి వినతి

వర్ధన్నపేట/మార్చి 16 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ వెంటనే కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ వర్ధన్నపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు మెమోరండం అందజేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను విస్మరిస్తోందని విమర్శించారు. అర్హులైన వితంతువులు, వికలాంగులు మరియు వృద్ధులకు



వెంటనే కొత్త ఆసరా పెన్షన్లు అందజేయాలని, రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నెలవారీ భృతిని చెల్లించి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి, భర్తీ ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. కేవలం పెన్షన్లే కాకుండా వర్ధన్నపేట మున్సిపాలిటీలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, మున్సిపాలిటీ కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొండేటి అనిత సత్యం, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, కొండేటి సత్యం, పెద్దూరి రాజు, నాంపల్లి యాకయ్య, అడప రాజు, మండల నాయకులు బండారు ప్రశాంత్, చెంగల చిరంజీవి, యువ మోర్చా నాయకులు మహంత్, సట్ల అనిల్, వడ్లకొండ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కల్పించాలని కలెక్టర్ కి వినతి

వర్ధన్నపేట/మార్చి 16 ప్రభాత వార్త

ఉపాధి హామీ కల్పించాలని వర్ధన్నపేట మండలం ఆకేరు పరివాహక ప్రజలు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ను వినతి పత్రాన్ని ఆందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి వరకు ఆకేరును నమ్ముకుని బతికిన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, కూలీలు నేడు ప్రభుత్వం విధించిన ఆంక్షలతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వర్ధన్నపేట మండలంలో వందలాది మంది ఉపాధి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆకేరు వాగులో ఇసుక తొడుతూ స్థానిక గ్రామాలలో క్రయవిక్రయాలు చేసే చేస్తూ జీవనం సాగించేది బహిరంగ రహస్యమే అయినప్పటికీ నేడు జిల్లా యంత్రాంగం విధించిన ఆంక్షలకు కకావికలం అవితున్నారని అన్నారు. వాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేదలు బ్యాంకుల నుంచి, ప్రైవేట్ ఫైనాన్స్ ల నుంచి లక్షలాది రూపాయలు అప్పులు చేసి ట్రాక్టర్లను కొనుగోలు చేసమని తెలిపారు. నెలవారీ వాయిదాల పద్దతిలో ఈఎంఐలు చెల్లించే వారు నేడు పనులు నిలిచి పోవడంతో నెలకు కట్టాల్సిన ఈఎంఐలు కట్టలేకపోవడంతో ఫైనాన్స్ కంపెనీల ఒత్తిడి ఒకవైపు, పూట గడవని పరిస్థితి మరో వైపు ఉందని వాపోయారు. నిత్యం శ్రమిస్తే తప్ప పొయ్యి వెలగని కూలీల పరిస్థితి మరీ దారుణంగా ఉందని అన్నారు. ఏళ్ల తరబడి ఇక్కడే ఉంటూ వాగును నమ్ముకుని జీవించే కుటుంబాలు, ఇప్పుడు పనులు లేకపోవడంతో జీవితం అగమ్యగోచరంగా మిగిలాయని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో చట్టాలు ప్రాణాలను రక్షి ంచాలి కానీ, బతుకులను బుగ్గి చేయకూడదని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ ఆంక్షలు అవసరమే అయినప్పటికీ, బాధితుల పొట్ట కొట్టకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూపాల్సిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగంపై ఉందని అన్నారు. సుమారుగా వర్ధన్నపేట ఆకేరు వాగుపై ఆధారపడిన వర్ధన్నపేట పట్టణంలో 120, మండలంలోని ఇల్లంద 150,కొత్తపల్లి 130, ల్యాబర్తి 80, కట్ర్యాల 120,రాంధాన్ తండా 30 కుటుంబాల ట్రాక్టర్ ఓనర్లు,వాటిపై ఆధారపడి జీవించే డ్రైవర్ల , ఒక్క ట్రాక్టర్ కి 4 గురు మనుషులు లేబర్ పని చేసుకుంటూ భార్య పిల్లలను పోషించుకుంటున్నామని మాపై కన్నెర్ర చెయ్యడం తగదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తే ఈ ప్రాంతంలో జీవిస్తాం లేదంటే వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని విజ్ఞప్తి చేశారు.

## జాయింట్ డైరెక్టర్ డా. టివి రామారావుకు ఘన నివాళులు

### యాభైవేల చెక్కును అందజేసిన వెటర్నరీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

వరంగల్ బ్యూరో మార్చి 16 ప్రభాతవార్త



తెలంగాణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.వి. రామారావు మరణం పశు సంవర్ధక శాఖ ఉద్యోగులకు తీరని లోటని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాము అన్నారు. ఇటీవల కాలం చేసిన టి.వి. రామారావు పెద్దకర్మకు నయీమ్ నగర్ లోని వారి స్వగృహంకు ఉమ్మడి వరంగల్ సభ్యులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి యాభై వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు పశు వైద్య పశు సంవర్ధకశాఖకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉమ్మడి వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ గా దివంగత డాక్టర్ టి.వి రామారావు పనిచేయడం గొప్ప విషయం అన్నారు. జరిగింది. అయన మృతి పశు వైద్య పశు సంవర్ధక శాఖకు తీరనిలోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వెటర్నరీ అసోసియేషన ఉమ్మడి జిల్లా ట్రెజరర్ డాక్టర్ బాలాజీ, ఉపాధ్యక్షులు డాక్టర్ మురళీధర్ రావు, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవీందర్, రిటైర్డ్ ఎ.డి హరనాథ రావు, రిటైర్డ్ డాక్టర్ నరసయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సారంగపాణి, డాక్టర్ వెంకట్ రాజు, డాక్టర్ తిరుపతి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

వరంగల్ వార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

వర్ధన్నపేట/ మార్చి 16 ప్రభాత వార్త



వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఆయనతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి, వార్డు సభ్యులు దేవేందర్ ల తో కలిసి కళాశాల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమై, కళాశాలలో అందుతున్న విద్యాబోధన, విద్యార్థులకు అందుబాటులో ఉన్న కనీస వసతులు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి చేపట్టవలసిన అత్యవసర పనుల గురించి ప్రిన్సిపాల్, అధ్యాపకులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కళాశాల అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కళాశాలకు ప్రత్యేకంగా భూమిని కేటాయించి, అన్ని సదుపాయాలతో కూడిన నూతన భవన నిర్మాణానికి తమ వంతు గా కృషి చేస్తామన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కె. నాగరాజు దృష్టికి తీసుకెళ్లి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్. రాజు,డాక్టర్ బి. విష్ణుకుమార్, డాక్టర్ జి. రజిత, డాక్టర్ ఎం. రెడ్డప్ప, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వి. సంపత్ రెడ్డి, డాక్టర్ స్నేహలత రెడ్డి, డాక్టర్ కె. సంధ్య, డాక్టర్ సుధారాణి, డాక్టర్ బి. శ్వేత. వీరితో పాటు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో 112 మంది కార్యదర్శుల బదిలీ ఉత్తర్వులు జారిజిల్లా కలెక్టర్

గీసుగొండ ప్రభాతవార్త.

వరంగల్ జిల్లా లో పెద్ద మొత్తంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు వెలువడ్డాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్: సత్య శారద ఖ్రిట్రాన్స్ఫర్ ఆర్డర్స్ ఇష్యూఖ్ చేశారు. బదిలీలు అత్యధికంగా పర్వతగిరి, అత్యల్పంగా ఖానాపూర్ మండలంలో చేశారు.పర్వతగిరి మండలంలో 17మందికి ,రాయపర్తి 13, నల్లబెల్లి 12 ,దుగ్గొండి 11, నెక్కొండ 11, సంగం 11, గీసుకొండ 10,నర్సంపేట 8, వర్ధన్నపేట 8, చెన్నారావుపేట 6 ,ఖానాపురం 5 గురు కార్యదర్శులకు బదిలీ ఉత్తర్వులు అందజేశారు.

# అసైన్డ్ ల్యాండ్లో వెలసిన గోదావరి ఇసుక

### అధికార పార్టీ నాయకుని డంప్ కి లేని పర్మిషన్
### అధికారులు చర్యలు తీసుకునేనా
### 10 రోజులుగా క్రయవిక్రయాలు చేస్తున్న పట్టించుకోని అధికారులు

వర్ధన్నపేట/మార్చి 16 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామ చివరి ఉప్పరపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారి 563 పక్కనే ఉన్న ఓ అసైన్డ్ ల్యాండ్లో బిల్డింగ్ మెట్రియల సప్లై అంటూ ఎలాంటి పర్మిషన్లు లేకుండానే అక్రమ ఇసుక డంప్ ని ఏర్పాటు చేశారు. గత 10 రోజులుగా క్రయవిక్రయాలు చేస్తున్నప్పటికీ అధికారులు అదే రూటుగా వస్తూ పోతూ ఉంటారు కానీ తమకేం పట్టనట్లు ఉండడం గమనార్హం.గతంలో ఇల్లంద గ్రామంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ప్లాట్ లో ఇసుకను డంప్ చేసుకోగా గతంలో వర్ధన్నపేట ఎస్.ఐ గా విధులు నిర్వహించిన చందర్,రెవెన్యూ అధికారులు దాడులు చేసి అట్టి ఇసుక పై కేసు నమోదు చేసి వేలం వేశారు. పేదోడి కి ఒక న్యాయం రాజకీయ పలుకుబడి



ఉన్న వారికి ఒక న్యాయం మా అంటూ అధికారులను నిలదీస్తున్నారు సామాన్యులు.ఇట్టి విషయమై వర్ధన్నపేట తహసీల్దార్ ని వివరణ కోరగా ఎలాంటి ఇసుక డంప్ లకు పర్మిషన్లు లేవని ఇసుక డంప్ ఏర్పాటు కోసం పర్మిషన్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.అసైన్డ్ భూమిలో డంప్ ఏర్పాటు చెయ్యవద్దని చేసిన చో కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ఉద్యోగులకు కనీస వేతనాలు అమలుచేయాలి

**జనగామ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త :**

కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు నిర్ణయించి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం అమలు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు రెండోదశ పోరాటంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. సంవత్సరాలుగా కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు తక్కువ వేతనాలతో తీవ్రఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏదోరోజు తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ జరగకపోతుందా అనేఆశతో పనిచేస్తున్న వారికి నిరాశే కలుగుతుందని, గతంలో ప్రభుత్వంఇచ్చిన ఎన్నికల హామీమేరకు మినిమం టైంస్కేల్ ఇస్తూ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు హెల్త్‌కార్డులు మంజూరుచేసి నగదురహిత వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2024-25 సంవత్సరంలో నిర్వహించిన 29రోజుల సమ్మె కాలానికి సంబంధించిన జీతాలను చెల్లిస్తామనే హామీ ఇప్పటివరకు నెరవేరలేదని, ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పీఆర్‌సీ సిఫారసు ప్రకారం ప్రతీసంవత్సరం రూ.1000 చొప్పున ఇంక్రిమెంట్ ఇవ్వాలని, డిఎస్సీ నియామకాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, శ్రీనివాస్, దయాకర్, శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## ఉజ్జయినీ విక్రమోత్సవంలో జనగామ సిద్ధాంతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ఉజ్జయినీ నగరంలో మహర్షి పాణిని వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 13, 14, 15 తేదీలలో నిర్వహించిన విక్రమోత్సవం 2026లో జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకులు, శ్రీ శ్రీ శ్రీ చినజీయర్ స్వామి ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వేదపండితుల సమ్మేళనంలో వీరితోపాటు విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య శివశంకర్ మిశ్రా, జ్యోతిష్య శాస్త్రం విభాగాధిపతి. డా.ఉపేంద్ర భార్గవ్, తిరుపతి విశ్వవిద్యాలయం జ్యోతిష్యశాస్త్ర విభాధిపతి కృష్ణేశ్వర ఝా, రష్యా నుంచి వచ్చిన ప్రొఫెసర్ కుచుక్ మహోదయ, ఢిల్లీ విశ్వవిద్యాలయం జ్యోతిష్యశాస్త్రం విభాగాధిపతి రవీంద్ర త్రిపాఠి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. మూడురోజుల పాటు జరిగిన ఈ సమ్మేళనంలో ఆధునిక కాలంలో జ్యోతిష్యశాస్త్రం ప్రభావం, పంచాంగ గణాంకాలు, సమాజంపై వాటి ప్రభావం, ప్రాభవం గురించి చర్చించినట్లు సిద్ధాంతి తెలిపారు. ఉజ్జయిని పండితులు చూపిన ఆదరణ ఆప్యాయతలు తనను ముగ్ధుణ్ణి చేశాయన్నారు. జనగామ సిద్ధాంతి కి ఉజ్జయినిలో సన్మానం జరగడంపట్ల పట్టణవాసులు అనేకమంది అభిమానులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఒకేషనల్ బ్రిడ్జికోర్స్ పరీక్షలు

**జనగామ టౌన్, మార్చి 16 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా 14వరోజు ఒకేషనల్ బ్రిడ్జికోర్స్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 6పరీక్షా కేంద్రాలలో 14వరోజు రెండవ సంవత్సరం ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 547మంది విద్యార్థుల హాజరుకు గాను 40మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 507(92.68శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.

## కుక్కల దాడిలో 40గొర్రెలు మృత్యువాత



**నర్మెట, మార్చి 16 ప్రభాతవార్త :**

నర్మెట మండలం గండిరామారంలో కుక్కల దాడిలో గొర్రెలు మృతిచెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి నెలకొంది. సంఘటనకు సంబంధించి బాధితులు ముక్కెర లింగం, మద్దిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారిలాగా గొర్రెలను కొట్టంలో ఉంచి ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం తెల్లవారుజామున వెళ్లిచూడగా కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడ్డాయని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా, కుక్కల దాడిలో ముక్కెర లింగంకు చెందిన 30గొర్రెలు, మరో కొట్టంలో ఉన్న మద్దిరాజుకు చెందిన పది గొర్రెలు కుక్కల దాడిలో పెద్దసంఖ్యలో మృత్యువాత పడడంతో బాధితులు బోరుమన్నారు. ఈసంఘటనపట్ల సుమారు నాలుగు లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని కుక్కల దాడులనుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులతో కలిసి సర్పంచ్ జన్మదిన వేడుకలు



**నర్మెట, మార్చి 16 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని ఆదాపేట గ్రామానికి చెందిన సర్పంచ్ పగిడిపాటి రాజు జన్మదిన వేడుకలను ఎంపీయూపీఎస్ విద్యార్థులతో కలిసి సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్స్, స్కేల్స్, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆనందాన్ని వ్యక్తంచేస్తూ విద్యార్థులకు విద్య గురించి పూర్తిగా వివరించారు. పాఠశాలకు ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మెడబోయిన రాజు, మాజీ ఎంపీటీసీ భాస్కర్, పాఠశాల హెచ్ఎం మోయిన్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా చెన్నకేశవస్వామి కళ్యాణం



**తరిగొప్పుల, మార్చి 16 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడురోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో మొదటిరోజు లక్ష పుష్పార్చన, రెండవ రోజు హోమ యజ్ఞం, మూడవ రోజు సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిసేవలో తరించారు. సోమవారం ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించి భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొండం తిరుమల్‌రెడ్డి, సభ్యులు అర్జుల కరుణాకర్‌రెడ్డి, గందే సోమయ్య, అర్జుల అరుణ్‌రెడ్డి, నడిగోటు సతీష్, రజనీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, ఆలయ పూజారి సతీష్‌శర్మ, మహిళలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేకపూజలు

**బచ్చన్నపేట, మార్చి 16 ప్రభాతవార్త :**



సాల్వపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయశక్తిని పునర్దించడానికి ఆలయంలో మహాసంప్రోక్షణ, సామూహిక సుదర్శనస్వామి వారి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాల్వాపూర్ గ్రామ సర్పంచ్ మిద్దేల శ్రీధర్‌గౌడ్, ఉపసర్పంచ్ వల్లూరి కిష్టయ్య, వార్డు సభ్యులు కుమార్, భాను, రాజు, మాజీ ఎంపీటీసీ బాలనారాయణ, టిఆర్ఎస్ అధ్యక్షుడు పోచయ్య, గ్రామస్తులు కుమార్, శ్రీకాంత్, శ్రీహరి, బిక్షపతి, రఘుపతి, నరేష్, మహేష్, ఆలయ ప్రధానఅర్చకులు మామిడాల రోహిత్ ఆచార్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**నర్మెట, మార్చి 16 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాగా, వైద్యశాలలోని గదులను మందుల నిల్వలను పరిశీలించారు. కాగా, నిల్వఉన్న మందుల ఎక్స్పైర్ తేదీని పరిశీలించారు. ఆస్పత్రిలో సరిపడ మందులు ఉన్నాయా, ఆస్పత్రిలో ఉండవలసిన వ్యాక్సిన్ల అందుబాటులో ఉన్నాయా అని ఆరాతీశారు. అనంతరం కేజీబీవీని సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనాలు అందించాలని ప్రత్యేక అధికారి బై రోజ్ రజిత ఆదేశించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు కాసేపు గణితంపై సూచనలు చేశారు. పరీక్షల్లో మంచిఫలితాలు సాధించాలని కార్యక్రమంలో డాక్టర్ సిద్ధార్థరెడ్డి, సూపర్వైజర్లు భాగ్య, పద్మ, స్టాఫ్ నర్సులు శ్రీలత, అనిత, దేవేంద్ర, ల్యాబ్ టెక్నీషియన్, కుమారస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీదారుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా 224 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు.ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీఆర్‌డీఓ వసంత, డీఏఓ అంబికా సోనీ, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్‌సప్లయ్ అధికారుల దాడులు - డొమెస్టిక్ సిలిండర్ల సీజ్

**పాలకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్‌లలో సివిల్‌సప్లయ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా హోటళ్లు టిఫిన్‌సెంటర్లలో నిర్వహించిన దాడులలో నాలుగు డొమెస్టిక్ సిలిండర్లను సివిల్‌సప్లయ్ అధికారి లచ్చునాయక్ సీజ్‌చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లను గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, కమర్షియల్‌గా ఉపయోగిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి




నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పట్టణంలోని ద్వారకాపేట్ రోడ్డు వ్యవసాయ మార్కెట్ రోడ్డు సమీపంలో రాస్తారోకో నిర్వహించారు. అమెరికా, ఇజ్రాయిల్‌కు తొత్తుగా మారి యుద్ధం పేరుతో దేశ ప్రజలపై భారాలు వేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా నిరసన యుద్ధాన్ని ఆసరా చేసుకొని కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా గ్యాస్ ధరలను పెంచుతూ మోడీ ప్రభుత్వం తీసుకున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా నర్సంపేట పట్టణంలో ఏఐటీయూసీ మార్కెట్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మునీశ్వర్ మాట్లాడుతూ యుద్ధానికి రెండు రోజుల ముందు అమెరికా సూచన మేరకు ఇజ్రాయిల్ పర్యటించి నెతన్యాహుతో మాట్లాడిన మోడీ ఆ విషయాలను దేశ ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. మోడీ ఇజ్రాయిల్ పర్యటించిన మరుసటి రోజే యుద్ధమేఘాలు కమ్ముకున్నాయని యుద్ధం వస్తుందని విషయం ప్రపంచానికి తెలుస్తున్నప్పటికీ మోడీ తమకు ఏమీ తెలియనట్టు నటిస్తున్నారన్నారు యుద్ధం వస్తున్న ఈ పరిస్థితులలో దేశ ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి గ్యాస్ డీజిల్ పెట్రోల్ కొరత లేకుండా చూడడంలో మోడీ విఫలమయ్యారన్నారు. ట్రంపు మాటలకు తలొగ్గి దేశ ప్రజల భవిష్యత్తును అమెరికా సామ్రాజ్యవాదం ముందు తాకట్టు పెట్టారన్నారు. మొదట నుంచి ఇరాన్ ఇండియాకు మిత్ర దేశంగా ఉండగా ఐక్యరాజ్యసమితిలో మోడీ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించకుండా ట్రంపుకు భయపడి ఇరాన్‌కూ వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. యుద్ధం ఇన్ని రోజులు నడవదని ఒకటి రెండు రోజుల్లో పల్లె ముగిసిపోతుందని భావించడం వల్లనే మోడీ నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. మరో 15 రోజులు యుద్ధం జరిగితే భారతదేశంలో పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు అల్లకల్లోలం అవుతాయన్నారు. ఇప్పటికైనా మోడీ మేలుకొని కార్పొరేట్ కంపెనీలు ఏజెన్సీలు బ్లాకు చేయకుండా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులు ఇల్లందుల సాంబయ్య, పి అనంతరెడ్డి, బక్కెర కిషోర్, కావటి మల్లయ్య, రావిశెట్టి రాజు, బాణాల సోమయ్య, గురి రాజు, మానగాని శివ, గంధమాల యాకస్వామి, జి పూజ, జి మోనిక, జి సరోజన, ఎల్లబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు రక్షణలో ఐసీడీఎస్ సేవలు గణనీయం



నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి బిడ్డలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. సోమవారం సీడీపీవో మధురిమ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమానికి నర్సంపేట మున్సిపల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గంధం నరేందర్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి బిడ్డలకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, నేటి పిల్లల ఆరోగ్యమే రేపటి భావితరానికి పునాది కాబట్టి ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వైస్ చైర్మన్ గంధం నరేందర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలుపుతూ మున్సిపల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి, పొన్నం నరసింహారెడ్డి, నర్సంపేట ప్రాజెక్టు సూపర్వైజర్స్ రమ, అరుణ, పారిజాతం, రాధ, హేమలత, నజ్మా, విజయ రాణి, భాగ్యమ్మ, వాసంతి, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లాభారతి, ప్రాజెక్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష, మండల అధ్యక్షురాలు రమ, మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# నేడు సంత బహిరంగ వేలం

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

పట్టణంలో ప్రతి ఆదివారం జరిగే సంతలో వివిధ వ్యాపారానికి సంబంధించిన కార్యక్రలాపాల నిర్వాహణకు నేడు స్థానిక మున్సిపల్ ఆవరణంలో వేలం పాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కే. భాస్కర్ తెలిపారు. ప్రతి సంవత్సరం సంతలో పశువుల రహదారి, పశువులను లారి ఎక్కించుట, మేకల, గొర్రెల రహదారి, గంప చీటి, కమేలా నిర్వహించుటకు వేలం పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే గుత్తేదారులు డిపాజిట్లను చెల్లించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పశువుల రహదారికి ఏడాదికి రూ.6లక్షలు చెల్లించాల్సి ఉండగా వేలం పాటలో ఈ కాంట్రాక్టు దక్కించుకునే వారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా మేకల గొర్రెల రహదారికి రూ.6లక్షలకు గాను వేలం రుసుము రూ.10వేలు, గంపచీటి రూ.6లక్షలకు గాను వేలం రుసుము పదివేలు, కమేలాకు రూ.75వేలకు గాను రూ.1500 వేలం రుసుము చెల్లించాల్సి ఉందన్నారు. పశువుల ప్రైవాటికి కాంట్రాక్టు పొందిన వారు వేలంలో కోట్ చేసిన మొత్తంను వన్‌టైమ్ సెటిల్మెంట్ ద్వారా కౌన్సిల్ తీర్మాణం ఆమోదించిన రోజు నుంచి ఏడు రోజుల లోపు మొత్తం చెల్లించి రశీదు పొంది కాంట్రాక్టు ఆర్డర్ పొందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించిన డిపాజిట్ కంటే తక్కువ ఆదాయం వచ్చినచో వేలం పాటను రద్దు చేసే అధికారం కౌన్సిల్‌కు ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనే గుత్తేదారులు సకాలంలో మున్సిపాలిటికి హాజరుకావాలన్నారు.

**-పాతబకాయిల సంగతేమిటి...?**

పట్టణంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతలో గత కొన్ని సంవత్సరాల నుంచి వేలం పాటలు నిర్వహించుకుండానే కొంత మంది గుత్తేదారులు కుమ్మక్కై అంగడి ఆదాయాన్ని దిగమింగుతున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు మూడు సంవత్సరాలు తప్పా గత ఐదేండ్ల నుంచి సంతకు వేలం పాటలు నిర్వహించిన దాఖలాలు లేవు. పట్టణానికి చెందిన కొంత మంది గుత్తేదారులు గతంలో వేలం పాటలో పాడిన డిపాజిట్లను కట్టకుండా రూ.లక్షల్లో ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం నిర్ణీత గడువులో సంతకు వేలం పాట నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో నాటి అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముసుగులో కొంత మంది గుత్తేదారులు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా సాగింది. ప్రతి సంవత్సరం సంత ద్వారా మున్సిపాలిటికి రూ.40లక్షల నుంచి, 50 లక్షల వరకు ఆదాయం వచ్చేది. కాగా పాతబకాయిలు ఉన్న గుత్తేదారులు తమకు పాత బకాయిలు చెల్లించడానికి సమయం కావాలని దాట వేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు ముగ్గురు గుత్తేదారులు మున్సిపాలిటికి రూ.20లక్షలకు పైన్నే బాకి పడి ఉండగా వారికి వేలం పాటలో పాల్గొనే అర్హత లేదని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో వారే తిరిగి బినామీ పేర్లతో వేలం పాటలో పాల్గొని కాంట్రాక్టును దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐదు సంవత్సరాలకు పైబడి అంగడి ఆదాయం సుమారు రూ.కోటి పేన్నే నష్టం వచ్చినట్లు తెలుస్తోంది. క్రమం తప్పకుండా ప్రతి ఏడు గంప వేలం పాడితే మున్సిపాలిటికి రూ.50లక్షల పైనే ఆదాయం వచ్చి ఉండేదని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బకాయి పడ్డ గుత్తేదారుల నుంచి వసూలు చేసి ప్రతి సంవత్సరం అంగడిపాట నిర్వహించేలా చర్యలు తీసుకునేందుకు కొత్త పాలకవర్గం కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సఖీ సేవలపై మహిళలకు అవగాహన

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



వ మహేశ్వరం గ్రామంలో వీవో సమావేశంలో మహిళసభ్యులకు సఖి సెంటర్ సేవలపై అవగాహన కల్పించారు. సఖి సెంటర్ కేసు వర్కర్ తిరుమల మాట్లాడుతూ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్, పనిచేస్తాయని, మహిళలకు, పిల్లలకు, వృద్ధుల కు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందు బాటులో ఉంటూ అందిస్తామని అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్న బాలలను రక్షించడానికి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి, బాల్యవివాహాల నిరోధక చట్టం, ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏ మహిళ సంఘము సభ్యులు, పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే దొంతి పాలనలోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం



నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాలనలోనే మైనార్టీల అభివృద్ధి సాధ్య పడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం రామానంద్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులో గల ఈద్గా నందు జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి సహకారంతో ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ ప్రార్థనల కోసం సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, సీసీ ప్లాట్‌ఫాం నిర్మించడం జరిగిందని అన్నారు. సీసీ ప్లాట్‌ఫాం నిర్మించడం ద్వారా మురికి లేదా గడ్డి వంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చునన్నారు. భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది అని అన్నారు. అదేవిధంగా నీటి వసతి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని పరిసరాలు సుందరీకరణ చేస్తామని అన్నారు. ఈద్గా నందు మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి, ఎండి అయూబ్ ఖాన్, ముత్తినేని వెంకన్న, మాత్ర రాథోడ్, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల నరసింహ, మస్జిద్ అధ్యక్షులు మసూద్ అలీ బేగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవోజు సదానందం, లక్కర్స్ రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీసీతారామ కళ్యాణ తలంబ్రాలు



నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండులో గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సతీష్, కార్గో ఏజెంట్స్ వద్ద 151/రూపాయలు చెల్లించి బుకింగ్ రశీదు పొందగలరని తెలిపారు. సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. భద్రాచలంలోని శ్రీ సీతారా ముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ 9704644543, 9989038476 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# అమీనాబాద్‌లో గాలికుంటు నివారణ టీకాలు

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

మండలం అమీనాబాద్ గ్రామంలో సోమవారం ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం చేపట్టారు. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల వ్యాధులను నివారించవచ్చన్నారు. వ్యవసాయంతో పాటు పాడి సంపద ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాలను రైతులు వినియోగించుకోవాలన్నారు.

# సేవలకు గుర్తింపు ఇస్తున్న బహుజన సాహిత్య అకాడమీ

**రాజేంద్రప్రసాద్‌కు జాతీయ స్థాయి అవార్డు**

**బిఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ**



భూపాలపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

పలు రంగాలలో విశిష్ట సేవలను అందిస్తున్న వారిని బహుజన సాహిత్య అకాడమీ సంస్థ ప్రతి ఏటా గుర్తించి అవార్డులను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వెల్లడించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన ఎలగొండ రాజేంద్రప్రసాద్ కు బహుజన సాహిత్య అకాడమీ సంస్థ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జాతీయ అవార్డును జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అందజేశారు. తిరుపతిలోని గంధమానేని శివయ్య కృష రెడ్డి భవన్ బైరాగి పట్టాడా లో రాజేంద్రప్రసాద్ కు శాలువాతో సన్మానం చేసి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలే, డా.బి, ఆర్, అంబేద్కర్, ఏ, పి, జే అబ్దుల్ కలాం, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ అవార్డులతో పాటు, సేవా రత్నా, సాహిత్య రత్నా , విద్యారత్న, కళా రత్న, ఉమెన్స్ లీడర్స్ షిప్, ఉత్తమ సర్పంచ్, ప్రజా కవులకు, కళాకారులకు, సాహితీ వేతలకు, సామాజిక కార్యకర్తలకు సోషల్ సర్వీస్ చేసేవారినీ మట్టిలో మాణిక్యాలను గుర్తించి అవార్డ్ ఇవ్వటమే సంస్థ ముఖ్య ఉద్దేశమని, ఈ అవార్డ్ ఇవ్వటం వలన రాజేంద్రప్రసాద్ మరింత బాధ్యతగా సమాజ సేవా చేస్తారని అవార్డ్ గ్రహీతలు అందరూ వారి వారి గ్రామాల్లో గానీ పట్టణాల్లో గానీ సన్మాన సభలు నిర్వహించాలని బహుజన సాహిత్య అకాడమీ సంస్థ నీ మరింత బలోపేతం చేసేందుకు కృషిచేయాలని మనిషి జీవితంలో డబ్బు కన్నా ఆస్తి బంగారం కంటే కూడా అవార్డే ముఖ్యమని నల్ల రాధాకృష్ణ గారు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు, జిల్లా ప్రజలు రాజేంద్రప్రసాద్ కు శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ నేషనల్ అవార్డ్ రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగ కుమారస్వామి, నాయకులు క్యాతం మహేందర్, వంగ రవి, భీమనాదుని సత్యనారాయణ, దుంప నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం

**అదనపు కలెక్టర్కు వినతి పత్రం**

భూపాలపల్లి రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:



టీఎస్ యుటిఎఫ్ అధ్వర్యంలో కేజీబీవీ, యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన మూడంచెల పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, సమ్మె కాలానికి జీతం ఇవ్వాలని తదితర అంశాలపై నిరసన తెలియజేయడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని లేనిచో ఈ నెల 20 వ తేదీన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నక్క తిరుపతి, కొత్త కుమారస్వామి తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాంద్ పాషా, వేణు, నిర్మల, కవిత, రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో 8వ విడత గాలికుంటు టీకాలు

మహదేవపూర్, మార్చి 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 8వ విడత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం డాక్టర్ రాజబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్పుల సరిత పశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు, ఫర్టిలిటీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పశువుల చికిత్స సౌకర్యాలు, కృత్రిమ గర్భధారణ సేవలు, పచ్చి గడ్డి విత్తనాల అందుబాటులో కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మొత్తం 116 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతి, లక్ష్మణ్, సంతోష్, ముదాస్సిర్, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, రైతులు సమ్మయ్య, బానేష్, ఓదేలు పాల్గొన్నారు.

## దూకుడు పెంచిన ఎస్ఐ సతీష్

**అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు**

**గంజాయి, ఇసుక, గుడుంబా అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి**

**సత్ప్రవర్తనతో ఉండాలని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్**

**యువత, విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులకు సూచనలు**

**వారం రోజుల్లోనే తమదైన శైలితో గుర్తింపు**

చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త:

బదిలీపై ఈనెల 10న నూతనంగా వచ్చిన ఎస్సై పోచంపల్లి సతీష్ శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ వ్యాపారాల పై ప్రత్యేక నిఘా పెట్టారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. వారం రోజుల్లోనే గంజాయి ముఠాను పట్టుకోవడంతోపాటు, అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపుతున్నారు. సుమారు 6 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడం విశేషం. ఇంటర్ మీడియట్ పరీక్షలు ముగియగానే విద్యార్థులకు తమ ధైన శైలిలో పలు సూచనలు చేశారు . ప్రధానంగా యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి, మారకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను దుర్భరం చేసుకోరాదని తెలిపారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో జీవించాలని సూచించారు. అలాగే మార్చి 16 నుండి ప్రారంభమైన ఒంటిపూట బడుల నేపథ్యంలో తల్లిదండ్రులకు పిల్లల భద్రతపై అనేక సూచనలు సలహాలు చేసి తల్లిదండ్రుల మన్ననలను చూరగొన్నారు. మైనర్ పిల్లలకు ఎ లాంటి వాహనాలు ఇవ్వరాదని, ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయి, ప్రాణాలు పోతే తిరిగి రావని గుర్తు చేశారు.నిత్యం బిజీగా ఉండే ఎస్సై సతీష్ ,ప్రజా ప్రతినిధులు, ప్రజలతో మమేకమై తనను కలవడానికి వచ్చిన వారితో ఎంతో సైక్యత తో వ్యవహరించడం ఆయనకు విధుల పట్ల ఉన్న అంకిత భావాన్ని తెలుసుకొని ప్రజలు ప్రశంసలు గుప్పిస్తున్నారు. సమిష్టి కృషితో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని, ఇందుకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

**ఎస్సై సతీష్ ను కలిసిన బిజెపి నాయకులు:** నూతనంగా ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పోచంపల్లి సతీష్ ను బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై సతీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల ప్రధాన కార్యదర్శులు రావుల రాకేష్, మైదం శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి సుధ గాని శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, మండల మొగిలి, గజనాల రవీందర్, గుండా సురేష్, పాలకుర్తి బిక్షపతి, చింతల రాజేందర్, గుర్రపు రవీందర్, కింసారపు ప్రభాకర్, రాయిని శ్రీనివాస్, బుర్రి తిరుపతి, పాలకుర్తి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్**

చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నాయకులతో కలిసి తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి తుంగలో తొక్కిందని విమర్శించారు. ప్రధానంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు పెంచడం జరుగుతుంద ని ఉచిత హామీలు ఇచ్చి అమలు పరచకపోవడం సిగ్గుచేటను అన్నారు. రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం, వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు చేయకుండా పోయా యని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా మారిందని మండిపడ్డారు. మండల ప్రధాన కార్యదర్శులు రావుల రాకేష్, మైదం శ్రీకాంత్ , జిల్లా కార్యదర్శి సుదగని శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య, సీనియర్ మండల నాయకులు చెక్క నరస య్యా, మండల మొగిలి, గజనాల రవీందర్, గుండ సురేష్, పాలకుర్తి బిక్షపతి, చింతల రాజేందర్, గుర్రపు రవీందర్, ప్రభాకర్, రాయిని శ్రీనివాస్, బుర్రి తిరుపతి ,పాలకుర్తి ప్రశాంత్ , పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త :



మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోలంపల్లి సతీష్ తెలిపారు. వేషాలపల్లి గ్రామానికి చెందిన దాసారపు సమ్మయ్యా, జంగేడుకు చెందిన ట్రాక్టర్ యజమాని గూడెపు రాయమల్లు, వేషాలపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నాయడి రాజేష్, కాసిం పల్లికి చెందిన ట్రాక్టర్ యజమాని దుర్గం రాజ్ కుమార్ లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని, ట్రాక్టర్లను స్వాధీన పరుచుకుని, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తన తో మెలగాలి

**ఎస్సై పోచంపల్లి సతీష్**

చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త:



రౌడీ షీటర్లు గ్రామా లలో సత్ప్రవర్త నతో మెలగాలని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమ వారం మండలం లోని రౌడీషీటర్ల కు కౌన్సిలి ంగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఆకతాయిగా ప్రవర్తిస్తూ గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడిన ఉపేక్షి ంచేది లేదని, స్పష్టం చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తూ, భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే అత్యంత కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

# మానవ జీవితంలో వ్యాధి నిరోధక టీకాలు ముఖ్యభూమిక పోషిస్తుంది

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్, మార్చి16, ప్రభాతవార్త:

మాతృ, శిశు మరణాలను గణనీయంగా తగ్గించుటకు వ్యాధి నిరోదక టీకాలు ముఖ్య భూమిక పోషిస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకా ద్వారా 1980లో ప్రపంచ వ్యాప్తంగా మశూచి నిర్మూలించబడిందన్నారు. రోగనిరోధక శక్తి సన్నగిల్లినప్పుడు, టీకా కార్యక్రమం క్రమం తప్పితే నియంత్రించబడిన పాత వ్యాదులు త్వరగా తిరిగి వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఇమ్యునైజేషన్ కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి ఆరోగ్య సంరక్షణ పొదుపు, ఉత్పాదకతలో 16రెట్లు తిరిగి వస్తుందని తెలుస్తుందన్నారు. ప్రజారోగ్య వ్యవస్థలో వ్యక్తులందరు సమిష్టి బాధ్యతతో అర్హులైన వారికి టీకాలు



వేయడం అనేది చాలా ముఖ్యమని దీని వలన దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా కోట్లమంది ప్రాణాలు కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. సకాలంలో సరైన మోతాదులో, సరైన శీతలీకరణం ద్వారా అవసరమైన టీకాలు తీసుకొనుట వలన రోగనిరోదక శక్తిని బలోపేతం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించ వచ్చని డియంహెచ్‌వో పేర్కొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్‌శాఖ దాడులు

బయ్యారం, మార్చి16, ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బయ్యారం మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామాల్లో సోమవారం ఎక్సైజ్ ఎస్సై జి.మౌనిక ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా విక్రయిస్తున్న నలుగురు ముద్దాయిల నుండి 8లీటర్ల నాటుసారాయి స్వాదీనం చేసుకొని గుడుంబా విక్రయిస్తున్న పసుపులేటి సరోజన, శీలం రజిత, ఒట్టెం రాంబాయి, బానోత్ పద్మ లపై కేసు నమోదు చేసి వారిని బయ్యారం తహశీల్దారు నాగరాజు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

గార్ల, మార్చి16, ప్రభాతవార్త:



అంగన్వాడిలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని కొనసాగించే విధంగా ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో తెచ్చిన 2026ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలనే డిమాండ్‌తో మార్చి 16న ఛలో హైద్రాబాద్‌కు బయలుదేరుతున్న అంగన్వాడి యూనియన్ నాయకులు, కార్యకర్తలను ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టులు చేశారు. పోలీస్ స్టేషన్‌లో పోలీసుల అదుపులో ఉన్న అంగన్వాడి యూనియన్ నాయకులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ ప్రైమరి, పిఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్నవారిలో యూనియన్ జిల్లా నాయకురాలు భూక్య నిలాదేవి, కృష్ణకుమారి, సుజాత, సరిత, భారతి, కోటమ్మ, రోజా రమణి, ఉపేంద్ర, కనకతారా, అనసూర్య, రుక్కమ్మ తదితరులు ఉన్నారు.

## బిజెపి ప్రభుత్వ వైఫల్యంతో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు

గార్ల, మార్చి16, ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వైఫల్యంతో గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ విమర్శించారు. గ్యాస్ ధరల పెరుగుదలపై సోమవారం మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, గ్యాస్ ధరలకు కొరత లేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తెలిపోతుందన్నారు. దేశంలో గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హోటళ్లు మూత పడుతున్నాయని వీటన్నింటికి కారణం ప్రధాని నరేంద్రమోడి అమెరికాకు లొంగిపోవడమే అన్నారు. సామ్రాజ్యవాద కాంక్ష, పెట్రోల్‌పై ఆధిపత్యం కోసం ట్రంప్ నాయకత్వంలో అమెరికా అంతర్జాతీయ చట్టాలను, దేశాల సార్వభౌమాధికారాలను, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, రాగం రమేష్, జనార్దన్, వీరన్న, లోకేష్, భీమ్లు, వెంకటేశ్వర్లు, సక్కు, వెంకటేశ్వర్లు, బిక్షం, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితురాలి ఇంటి వద్దనే కేసు నమోదు

గార్ల, మార్చి16, ప్రభాతవార్త:



తనకు జరిగిన సమస్యను పోలీస్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా తెలుపగా బాధితురాలి ఇంటి వద్దనే కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్.ఐ బి.సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఠాకూర్ మంజుల తన మామతో ఇంట్లో ఉండగా మండల కేంద్రానికి చెందిన తన బావ ఠాకూర్ రవి, నారాయణ, ప్రసాద్‌సింగ్ ఇంటికి వచ్చి తనను బయటకు పిలిచి నువ్వు ఇంట్లో ఉండడానికి వీలులేదని అసభ్య పదజాలం ఉపయోగించి చంపుతామని బెదిరించారని బాధితురాలు ఠాకూర్ మంజుల ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిందన్నారు. వెంటనే బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి ధరఖాస్తు చేసుకొని కేసు నమోదు చేసి బాధితురాలికి ఎఫ్ఐఆర్ కాపిని అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఉద్యోగ మేళ

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి16, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఎన్ఐబిటి సంస్థ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కొరకు ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం 3.2లక్షలు ఉంటుందని 15రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తి అయిన తర్వాత ఐసిఐసి బ్యాంకులో నేరుగా ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు విద్యార్హత, బయోడెటా, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 18న ఉదయం 10.30గంటలకు రూమ్ నెం.25లో సంప్రదించాలని తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

మహబూబాబాద్ క్రైమ్, మార్చి16, ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండలంలోని వేంనూరు గ్రామానికి చెందిన ఏర్పుల రాజు ఈ నెల 7న తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రైటర్ వి.ఉమ ఫోన్‌ను ట్రేస్ చేసి ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నారు. సోమవారం రూరల్ ఎస్సై దీపిక చేతుల మీదుగా పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి ఫోన్‌ను అప్పగించారు.



## రామాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవాలి

**-సర్పంచ్ ప్రవీణ్‌నాయక్**

బయ్యారం, మార్చి16, ప్రభాతవార్త:



బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామాలయ అభివృద్ధి కోసం సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య ఇచ్చిన సిఫారసు లేటర్‌ను వారికి అందించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ ఆలయాన్ని ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తీసుకొని సెక్షన్ 43రిజర్వేషన్ చేయించి ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన శాఖ సూపరింటెండెంట్, ఇన్‌స్పెక్టర్ ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులను త్వరలోనే మంజూరు చేయించి ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామి ఇచ్చారు. దీంతో గ్రామంలో పురాతన రామాలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అన్ని వసతులు కల్పించాలనే సంకల్పంతో కృషిచేస్తున్న సర్పంచ్‌ను గ్రామ ప్రజలు ప్రశంసించారు.

## ఖేలో ఇండియా పోటీల్లో మానుకోట విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ టౌన్, మార్చి16, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా బైంసాలో ఈ నెల 14,15తేదీల్లో జరిగిన ఖెలో ఇండియా బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీల్లో మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి పథకాలు సాదించారు. తౌలు విభాగంలో గోల్డ్‌మెడల్ సాదించిన వారు సోహా మాస్టర్, అయేషా మాస్టర్, 48కేజిల విభాగంలో లాస్య గోల్డ్‌మెడల్, 34కేజిల విభాగంలో నిహారిక గోల్డ్‌మెడల్, తౌలు విభాగంలో సాయిస్రా సిల్వర్‌మెడల్, 48కేజిల విభాగంలో అహమతుల్లాహ్ బ్రోన్జ్‌మెడల్, 26కేజిల విభాగంలో అనూష బ్రోన్జ్ మెడల్, 26కేజిల విభాగంలో రింశా నాజ్ బ్రోన్జ్‌మెడల్, 48కేజిల విభాగంలో కావ్య శ్రీ బ్రోన్జ్‌మెడల్, 39కేజిల విభాగంలో లాస్య బ్రోన్జ్‌మెడల్, 48కేజిల విభాగంలో భవ్య శ్రీ బ్రోన్జ్ మెడల్, తౌలు విభాగంలో దివిజ సిల్వర్‌మెడల్ సాదించారు.

## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

తొర్రూరు మార్చి 16 ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, రోడ్డు భద్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో



భాగంగా 5వ రోజు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ నందన దేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై ఉపేందర్, నాంచారి మదూరు సర్పంచ్ బంగారు రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ హరి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం..

తొర్రూరు మార్చి 16 ప్రభాతవార్త

గుడుంబా తయారీకి సంబంధించిన కేసులో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 18న వేలం వేయనున్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు మంగళవారం ఉదయం 8 గంటలకు వేలం వేస్తామని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి కిరణ్ సమక్షంలో వేలం వేస్తామని, ఈ వేలంలో ఆసక్తి కలిగిన వారు ముందస్తుగా 50 శాతం ధరావతు చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా బాబురావు

నర్సింహులపేట, మార్చి16 ప్రభాతవార్త

మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా నరసింహపురం బంజర గ్రామ సర్పంచ్ గుగులోతు బాబూరావును సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను ఆ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన గుగులోత్ బాబూరావు మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల సర్పంచ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన బాబూరావు ను శాలువాతో సన్మానించారు. సర్పంచ్ల సమస్యలకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బు సోమిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్, సోషల్ మీడియా ఇంచార్జ్ సతీష్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు పెదమాముల యాకయ్య, పుప్పాల రవీందర్, గుగులోతు రాజేందర్ లచ్చు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు శ్రీనివాసరావు హోళీ తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ కార్యకర్త ఉప్పలయ్య మృతి పార్టీకి తీరని లోటు

### మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

నరసింహుల పేట మార్చి 16 ప్రభాతవార్త



నరసింహులపేట మండలం వంతడపల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త ప్రస్తుతం 8 వ వార్డు మెంబర్ మిదత పెళ్లి ఉప్పలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని వంతడపల గ్రామంలో మృతి చెందిన ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషిచేసిన నిబ్బాసైన కార్యకర్త ఉప్పలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని ఉప్పలయ్య కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటానన్ని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్ ఉగ్గంపల్లి సర్పంచ్ అయుబ్ పాషా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాయకులు బద్రు నాయక్ సంజీవరెడ్డి వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ఉపేందర్ సాయి భీష్మ చారి శీను వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చెయ్యాలి

నరసింహుల పేట మార్చి 16 ప్రభాతవార్త

హైదరాబాద్ లో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలనీ ఆ సంఘం మండల అధ్యక్షులు భారీ రమేష్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరగనున్న అసెంబ్లీ ముట్టడికి మండలంలోని ప్రతి ఒక్క యాదవ బిడ్డ పాల్గొనాలని తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమానికి బడ్జెట్ లో 10కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ మేరకు ముట్టడి చేయనున్నట్లు చెప్పారు.

## వార్డు సభ్యుడు పాడె మోసి నివాళులు అర్పించిన సర్పంచ్

నరసింహుల పేట మార్చి 16 ప్రభాతవార్త

నరసింహుల పేట మండలం వంతడపల ఎనిమిదవ వార్డు సభ్యుడు మిదత పెళ్లి ఉప్పలయ్య ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి భౌతిక్యానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా సర్పంచ్ బాల్య నాయక్ వార్డు సభ్యులు యాకూబ్ రాంబాబు సునీల్ చిట్టిబాబు పాడె పట్టి కన్నీరు మున్నీరుతో తోటి వార్డు సభ్యుని మృతి తమ గ్రామానికి తీరనిలోటని కన్నీరు మున్నీరయ్యారు.



## తొర్రూరు వార్త

## దుర్గమ్మ గుడికి బోరు వేయించిన సర్పంచ్ మీటూ నాయక్

ఇనుగుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:

రాముతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పాన్య తండాలో కొలువై ఉన్న దుర్గమ్మ దేవాలయం వద్ద నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. త్వరలో అమ్మవారి పండుగ జరగనున్న నేపథ్యంలో, గుడి వద్ద



కనీస నీటి సౌకర్యం లేకపోవడంతో తండా వాసులు, భక్తులు తీవ్ర ఆందోళన చెందారు. పండుగకు వచ్చే భక్తుల అవసరాలకు నీటి కొరత అడ్డంకిగా మారుతుందని భావించిన గ్రామస్థులు, ఈ సమస్యను సర్పంచ్ మీటూ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి పండుగ వేళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో, సోమవారం నాడు దేవాలయ ప్రాంగణంలో తన సొంత ఖర్చుతో నూతన బోరుబావిని వేయించారు. అనంతరం గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్ స్వయంగా కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు. పండుగకు ముందే నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ కు తండా వాసులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు స్థానిక వార్డు సభ్యులు బానోత్ కవిత రమేష్, గ్రామ ప్రముఖులు బానోత్ వీరు నాయక్, లావుడ్యా లాలోజి, ధరావత్ వీరన్న తదితర గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై అసెంబ్లీలో బడ్జెట్ కేటాయించాలి: సీఐటీయూ

ఇనుగుర్తి, మార్చి 16, ప్రభాతవార్త:

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఛలో హైదరాబాద్ కు బయలుదేరిన అంగన్వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఇనుగుర్తిలో ధర్నా చేపట్టారు. మండల కేంద్రంలోని చిన్న బస్టాండ్ సెంటర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ, చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నాయని విమర్శించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య బాగోగులు చూస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే అంగన్వాడీల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, కనీస వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలన్నారు. రూ. 25 లక్షల బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్ , ఈఎస్ఐ సదుపాయాలు కల్పించి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.లక్ష్మి ౖ, పద్మజ, దార్ల భాగ్యలక్ష్మి ౖ, పుల్ల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ ఏర్పాటుపై హర్షం

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నడిచిన ఉద్యమంలో పాల్గొన్న అందరి ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, 25 వేల రూపాయల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉద్యమకారుడి ఐడీ కార్డులు అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్) కాంగ్రెస్



ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా నియమించి, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్‌లు అందిస్తామని ప్రకటించడం జరిగింది. మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. 'కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాల్లో మొదటి అడుగుగా ఇది ఆనందకరం. మరి ముందుకు వచ్చి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతున్నందుకు సంతోషం' అని టీయుఎఫ్ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన అందరినీ కమిటీ గుర్తించాలని టీయుఎఫ్ కోరుతోంది. కేవలం జైలుకు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదైన వారినే కాకుండా, పోరాటం చేసిన విద్యార్థి నాయకులు, సామాన్య ఉద్యమకారులను అందరినీ పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఐటీ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, పొన్నం ప్రభాకర్‌కి, అద్దంకి దయాకర్‌కి, కేశవరావుకి, సీమ శ్రీనివాస్‌కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుడు జావేద్ ఖాన్ ప్రకటించారు

## కాళేశ్వరంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం..

**-రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

**-పాల్గొన్న యువతులు, మహిళలు**

మహదేవపూర్, మార్చి 16, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కాళేశ్వరంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ..నిరుద్యోగ యువతులు, మహిళలు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుట్టు పనిలో నైపుణ్యం సాధించడం ద్వారా సొంతంగా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక మహిళలకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరిన్ని అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి గ్రామానికి చెందిన యువతులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శిక్షణ పట్ల వారు ఎంతో ఆసక్తిని కనబరిచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొర్రెల దొంగలు తిరుగుతున్నారు జాగ్రత్త

కొత్తగూడ మార్చి 16 ప్రభాతవార్త :

మండలంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. మోకాళ్లపల్లి గ్రామంలో ఓ పశువుల కాపరి గొర్రెల మందపై కన్నేసిన దుండగులు.. అత్యంత సాహసంగా కారులో వచ్చి గొర్రెను ఎత్తుకెళ్లడం స్థానికంగా కలకలం రేపుతోంది. మోకాళ్లపల్లి గ్రామానికి చెందిన కుంజ కొమ్మయ్య అనే పశువుల కాపరి తన గొర్రెలను ఎప్పటిలాగే దొడ్డిలో కట్టేసి నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి సమయంలో ఒక కారులో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు, మందలో ఉన్న ఒక ఖరీదైన గొర్రెపోతును బలవంతంగా కారులోకి ఎక్కించారు. గొర్రెల అరుపులు విన్న కొమ్మయ్య వెంటనే మేల్కొని బయటకు వచ్చి చూడగా, అప్పటికే దుండగులు కారులో పరారవుతున్నారు.

వెంటనే అప్రమత్తమైన సమ్మయ్య తన ద్విచక్ర వాహనంపై ఆ కారును వెంబడించాడు. ఎంత ఆపమని కోరినా దొంగలు కారు ఆపకపోవడంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించిన యజమాని తన సెల్ ఫోన్ ద్వారా ఆ కారుకు సంబంధించిన ఫోటోలను తీశాడు. దొంగలించిన గొర్రెపోతు విలువ సుమారు 20 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

గూడూరు, మార్చి 16, ప్రభాతవార్త

గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత, డిసిసి కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ దంపతుల ఆధ్వర్యంలో



సోమవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పట్టణంలోని చంద్రుడు ప్రాంతంలో ఉన్న మజీద్ ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష విరమణ అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలు నాయక్ ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని వారికి పనులు అందజేసి సోమవారం నాటి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఇఫ్తార్ ఇందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్ మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం ల తో పాటు స్థానిక ముస్లిం పెద్దలు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గడువు ముగిసిన ఆథరైజేషన్ రెన్యువల్ చేయించాలి

నెల్లికుదురు, మార్చి 16, ప్రభాతవార్త

ఈ సంవత్సరం 2026 మార్చ్ తో రేషన్ డీలర్లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డీలర్లు మీ సేవలో చాలన్ ఆథరైజేషన్ రెన్యువల్ చేయించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ తోట శ్రీనివాస్ డీలర్లకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు భానోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని రేషన్ షాపులో నిల్వ ఉన్న దొడ్డు బియ్యంను ప్రభుత్వం తమ షాపుల నుండి తొలగించి, దొడ్డు బియ్యమును గోదాములకు తరలించాలని డిప్యూటీ తాసిల్దార్ శ్రీనాథ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ... సమావేశంలో ఉన్న రేషన్ డీలర్ల నుండి దొడ్డు బియ్యం క్లోజింగ్ బ్యాలెన్స్ ఇవ్వాలని తెలుపగ 39 షాపులలో ఎఫ్ఎస్ సీ బియ్యం 932.44 క్వింటాళ్లు, ఏ ఎఫ్ఎస్సి బియ్యం77.72 క్వింటాళ్లు విలువ ఉన్నట్లు తెలిపారు. కాగ సంవత్సర కాలంగా దొడ్డు బియ్యం తమ తమ షాపుల్లో నిల్వ ఉండడంతో బియ్యంను పురుగు పట్టి, ఎలుకలు కొట్టి భారీగా తరుగు నష్టం వాటిల్లిందని తెలిపారని, ఈ విషయాన్ని ఉన్నతాధికాలకు తెలియజేస్తూ బియ్యంను గోదాములకు తరలించేలా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ఉప్పలయ్య, డీలర్లు కొయ్యేడి వెంకన్న, గంగిడి ఎల్లారెడ్డి, కన్నా నాయక్, సుధాకర్, మల్లేష్, మహేష్, హెచ్ చైతన్య, శ్రీనివాస్, కిరణ్, నరసింహారావు లతోపాటు కంప్యూటర్ ఆపరేటర్ నాగేందర్ పాల్గొన్నారు.






## అఖిల భారత రైతు కూలి సంఘం జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయ ప్రదం చేయండి.

కొత్తగూడ మార్చి 16 ప్రభాత వార్త :

ఏప్రిల్ 4,5 తేదిల్లో గుంటూరులో మాదాల నారాయణ స్వామి హాల్(వైన్ మర్చంట్స్ అసోసియేషన్ భవనం) లో జరిగే ఏ ఐ కే ఏ ఎం ఎస్!!!జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయ ప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం!!!మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శికా సిద్ద బోయిన జీవన్!!!అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనరల్ కౌన్సిల్



లో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పరిస్థితులు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.దేశంలో రైతాంగం, రైతులు, కూలీలు, పీడిత ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పై, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరల కై ఉద్యమిస్తుందని అన్నారు. బడా భూర్జువ బడా భూస్వామ్య వర్గాల ప్రభుత్వాలు ఎన్ని మారిన పేద ప్రజలు కూడు, గూడు, గుడ్డ, భూమి కరవై అల్లాడుతున్నారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి సంతాలులు, ముండాలు దగ్గర నుండి తేబాగా, తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, నగ్జల్ బరి, శ్రీకాకుళ, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు, దండకారణ్య పోరాటాలు రాజ్యహింసను, అణచి వేతను తట్టుకుని మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉన్నాయన్నారు.అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థ రద్దుకై, దున్నేవానికే భుమికై, వ్యవసాయక విప్లవ సాధనకై రైతు కూలీలు, పీడిత ప్రజానీకం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు రామ చంద్రు, సాంబ రాజు, రాజ మల్లు, లక్ష్మయ్య, మహేందర్, సాంబయ్య, కిశోర్, రాజు, కొమరయ్య, వెంకన్న, లచ్చన్న, మల్లయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టిన బైక్

**బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

కొత్తగూడ మార్చి 16 ప్రభాత వార్ :

మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అజాగ్రత్తగా వచ్చిన బైక్, నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని బలంగా ఢీ కొట్టింది. మండలంలోని రౌతుగూడెం గ్రామానికి చెందిన వీరన్న (58) అనే వ్యక్తి, మండల కేంద్రంలో తన పనులు ముగించుకుని రాత్రి సమయంలో ఇంటికి కాలినడకన బయలుదేరారు. మండల కేంద్రం లోని పోచమ్మ గుడి సమీపంలోకి రాగానే, కోనాపూర్ గ్రామానికి చెందిన అక్కెర్ల నితీష్ (26) అనే యువకుడు తన బైక్‌తో వీరన్నను వెనుక నుంచి బలంగా ఢీ కొట్ట డంతో వీరన్నకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది (పైలట్ ఫక్రుద్దీన్, ఈఎంటీ మహేందర్) ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితుడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ప్రజావాణి ధరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి కలెక్టర్ ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత తదితర అంశాలను కచ్చితంగా అమలుపరుచాలని, పరిష్కరించిన ఫైళ్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మండల ప్రధాన కార్యాస్థానం నుండి గూగుల్ మీట్ ద్వారా సంబందిత ఇనుగుర్తి, గార్ల, డోర్నకల్, కేసముద్రం, చిన్నగూడూరు తహశీల్దార్లతో భూ సమస్య పరిష్కారం చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో ధరఖాస్తుల్లో భాగంగా డోర్నకల్ మండలకేంద్రం యాదవగనర్‌కు చెందిన బొల్లం విజయ తన పేరు మీదు మహబూబాబాద్ పంచాయతీ పరిధిలో ఉన్న ఇంటి పట్టాను అక్రమంగా ఎవరో కబ్జా చేశారని వారిపై చర్యలు తీసుకొని తమ స్థలాన్ని ఇప్పించాలని ధరఖాస్తు చేసుకున్నారు. నెల్లికుదురు మండలం శ్రీరాంనగర్ శివారు వెంకటాపురంకు చెందిన బుర్ర కర్ణాకర్ తాను దివ్యాంగుడని దివ్యాంగుల స్కూటీ ఇప్పించాలని కోరారు. ప్రజావాణిలో మొత్తంగా 15ధరకాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణిలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, పర్యవేక్షకులు మదన్‌గోపాల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణీలో 52 దరఖాస్తుల స్వీకరణ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 52 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ట్స్ కళాశాలలో ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ ఎన్నిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆర్ట్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ ఎన్నికను ఈనెల 17న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తామని ఆర్గనైజింగ్ కమిటీ తెలిపింది. చైర్మన్ పదవి ఆశించే రెగ్యులర్, కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులు ఎవరైనా మంగళవారం జరిగే ఎన్నికలలో పాల్గొనాలని కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ రెండవ, నాల్గవ, అరవ సెమిస్టర్ పరిక్షా ఫిజు నోటిఫికేషన్ ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం.తిరుముల దేవి, డాక్టర్ పి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 4వ తేది ఉన్నట్టు, రూ. 50 అపరాధ రుసుముతో ఏప్రిల్ 9వరకు ఉన్నట్టు వారు తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చు అన్నారు.

## కేయు భూమిని పోలీసులు ఆక్రమించటం అన్యాయం

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ఏబీవీపీ నాయకులు**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కేయు శాఖ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న భూమిని పోలీస్ కార్యాలయాల కోసం వినియోగించే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కేయు ఇన్‌చార్జ్ డా. నిమ్మల రాజేష్ మాట్లాడుతూ 1989సంవత్సరంలో నక్సల్స్ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో భద్రతా కారణాల దృష్ట్యా యూనివర్సిటీ పరిధిలోని కొంతభూమిని సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కేటాయించింది. అయితే ఇటీవల కాలంలో ఆ ప్రాంతంలో నక్సల్స్ ప్రభావం తగ్గిపోవడంతో సిఆర్‌పిఎఫ్ దళాలు ఆ స్థలాన్ని ఖాళీచేశాయి. ప్రస్తుతం ఆ భూమిని ఖాజీపేట్ ఏసిపి కార్యాలయంగా ఉపయోగించేందుకు పోలీస్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఏబీవీపీ ఆరోపించింది. విద్యాసంస్థకు చెందిన భూమిని పోలీస్ కార్యాలయాల కోసం వినియోగించడం వల్ల యూనివర్సిటీ విద్యా వాతావరణంపై ప్రతికూల ప్రభావంపడే అవకాశం ఉందని, ఈ యూనివర్సిటీలో ఎన్నో డిపార్ట్మెంట్లు శాశ్వత భవనాలు లేక ఎస్‌డిఎల్‌సిఈ లోని భవనాలను వినియోగించుకుంటున్నాయని తెలిపారు. కేయూ సుమారు 673ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న యూనివర్సిటీలో వేలాది మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. ఇలాంటి విద్యా వాతావరణం ఉన్న ప్రాంగణంలో పోలీస్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం తగదని ఏబీవీపీ అభిప్రాయపడింది. అందువల్ల యూనివర్సిటీ భూమిని ఇతర అవసరాలకు వినియోగించకుండా విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాలని ఏబీవీపీ కలెక్టర్ ని కోరింది. యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు ఫణీంద్ర, సుజీత్, సాయి, విజయ్, సంజయ్, వేణు, తదితర యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ మాజీ వీసీ ఆచార్య లింగమూర్తి కి సంతాప సమావేశం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ పూర్వపు ఉపకులపతి, అర్థశాస్త్ర విభాగం విశ్రాంత ఆచార్యులు ఆచార్య నాగిశెట్టి లింగమూర్తి పరమపదించిన సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో సోమవారం సంతాప సమావేశం విభాగాధిపతి ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ ఆచార్య లింగమూర్తి కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతిగా, అర్థశాస్త్ర విభాగంలో ఆచార్యునిగా అందించిన సేవలను స్మరించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో విశిష్టమని తెలిపారు. అనంతరం ఆచార్య లింగమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ ఎర్రబోజు రమేష్ బోధనేతర సిబ్బంది కొమరమ్మ హుస్సేన్, విజయ్ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రం

**-ప్రశంసా పత్రాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



సమర్థవంతమైన వాదనలతో కేసుల్లో దోష నిర్ధారణ సాధించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రంను అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ..క్రిమినల్ కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించి న్యాయం జరిగేలా కృషి చేస్తున్న అధికారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎదులాపురం శ్రీనివాస్‌ని ప్రశంసించారు. ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతమైన వాదనలు మరియు న్యాయపరమైన కృషి ద్వారా మొత్తం 12 కేసుల్లో దోష నిర్ధారణ సాధించారు. అందులో 7 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించగా, మిగిలిన కేసుల్లో కనీసం 10 సంవత్సరాల కారాగార శిక్ష విధించబడిందన్నారు. క్రిమినల్ కేసుల్లో నిందితులకు తగిన శిక్షలు పడేలా కృషి చేసి న్యాయం సాధించడంలో విశేష పాత్ర పోషించినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ చేతుల మీదుగా ఎదులాపురం శ్రీనివాస్ ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-ప్రజాదివాస్‌లో 15 ఫిర్యాదుల స్వీకరణ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్‌ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## కేయూ మహిళల రెజ్లింగ్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల రెజ్లింగ్ జట్టును ఎంపిక చేసినట్టు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కురుక్షేత్రం లోని కురుక్షేత్ర యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.



## ఆపదలో ఉన్న వ్యక్తికి బాల్యమిత్రుల చేయూత

**చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త**



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఆపదలో ఉన్న మిత్రునికి తోటి బాల్యమిత్రులు చేయూత అందించారు. గ్రామానికి చెందిన శీలం రాజు ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన బాల్య స్నేహితులు ముందుకు వచ్చారు. తమ వంతుగా మొత్తం 20,000/ రూపాయల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. కష్ట సమయంలో తోడుగా నిలిచిన స్నేహితులకు బాధితుడి కుటుంబ సభ్యులుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిద్ధన సురేష్, అమ్మ రాజేష్, రహరి రవిఊరుగొండ లింగ స్వామి, అముడగాని సురేందర్, పెంతల రమేష్, మొగులోజు మురళి, ఆర్ష రత్నాకర్, కలకోటి రాజేంద్ర చారి, సౌరపు సదయ్య, బానోతు రవికుమార్ ఉన్నారు.

## జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం



**చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో అండగా నిలిచారు మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస వంశీ కృష్ణ అలాగే నర్సంపేట పట్టణానికి చెందిన శివరాత్రి వెంకటేష్‌లు ప్రమాదంలో గాయపడి హనుమకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న జనతా ట్రస్ట్ చైర్మన్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు ఆస్పత్రులకు వెళ్లి వారిని పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. అలాగే తమ వంతు సహాయంగా ఒక్కొక్కరికి రూపాయలు 20,000 అందించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో,ట్రస్ట్ మెంబర్స్ బాదం రంజిత్ వజినపెల్లి విజయ్, మాదారపు సుజిత్, ఓరుగంటి రాజు, తనుగుల అంబేద్కర్, అచ్చ దయాకర్, గుర్రపు నరేష్, జుర్రు రాజు, చించెట్టి క్రాంతి, దుంకదువ్వ రంజిత్, కొంకిస విఘ్నేష్, ఎర్ర రాజు, తిమ్మాపురం శివ, ఖలీల్, గోస్కుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి విశ్వబ్రాహ్మణ సంఘం చేయూత



**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి నరసయ్య గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు అతనికి తల్లాడ, వైరా, తిరువూరు విశ్వబ్రాహ్మణ సంఘం కమిటి సభ్యులు తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు రుద్రాక్ష నరసింహాచారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి చేయూతగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.16116లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి శ్రీనివాసరావు, బండారు భాస్కరాచారి, కొక్కొండ వీరభద్రాచారి, కొక్కొడ సత్యం, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి హైస్కూల్‌లో విద్యార్థులచే పాఠశాల నిర్వహణ

**నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలోని మాంటిస్సోరిహై స్కూల్‌లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు సోమవారం సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాత్రలను స్వయంగా నిర్వహిస్తూ పాఠశాల వ్యవహారాలను నిర్వహించారు. తరగతులను బోధించడం, పాఠశాలలో క్రమశిక్షణను పాటింపజేయడం, పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కావడం వంటి బాధ్యతలను చేపట్టి విద్యార్థులు తమ



ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు ల్లో నాయకత్వం, బాధ్యతాభావం, సమన్వ యం వంటి గుణాలను పెంపొందించేందుకు సెల్ఫ్ గవర్నమెంట్ డే వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి నాయకులుగా ఎదగాలంటే చదువుతో పాటు బాధ్యతలను నిర్వహించే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ ఆర్. ఆనంద రావు, డీఈఓ బి. మన్విక్, ఎంఈఓ జె. హర్షవర్ధన్, ప్రిన్సిపాల్ జీ. ఆదిత్యతో పాటు ఉపాధ్యాయులు సహస్ర, శంశీర్, గౌతమ్, సిదీప్, ఈశ్వర్, విహాన్ ఆదిత్య, జహనవి, సౌమ్య, శైవల్ రెడ్డి, శైలేష్ రెడ్డి, రాంచరణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పాఠాలు బోధించి ఆనందం వ్యక్తం చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

**ఖానాపురం, మార్చి 16, ప్రభాతవార్త**

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని ఉద్యానవన శాఖాధికారి తరుణ్ అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదిక ఖానాపూర్‌లో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు, వ్యవసాయ, ఇతర అనుబంధ శాఖల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట సాగుకై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మంచి సబ్సిడీలను, ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. రైతులు దీనిని సద్వినియోగపరుచుకొని అత్యధిక సంఖ్యలో ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం కొన్ని వ్యవసాయ యంత్ర పరికరాలకు సబ్సిడీలు కలవని కావాల్సిన రైతులు సంప్రదించాలన్నారు. ప్రాంతీయ పరిశోధన స్థానం, ములుగు రోడ్డు వరంగల్, సీనియర్ నేల/మృత్తిక విభాగపు శాస్త్రవేత్త రాములు మాట్లాడుతూ రైతులు సమగ్రమైన పోషక యాజమాన్యాలు పాటిస్తూ



నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే, నేలలు ఆరోగ్యంగా ఉండి, చౌడు భారకుండా ఉండి, మంచి నాణ్యమైన, అధిక దిగుబడులను ఇస్తాయన్నారు. సాధ్యమైనంతవరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించిన మేరకే ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల వ్యవసాయ శాఖ ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను తొలగించాలి

### -గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడాలి

**నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రభుత్వ భూములను, గ్రీన్ ల్యాండ్ స్థలాలను కాపాడాలని, చిలువేరు వరమ్మ తోట గ్రీన్ ల్యాండ్ స్థలంపై కొంతమంది మున్సిపాలిటీ నుండి ఇంటి నెంబర్లు తీసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వాటిని రద్దు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నరని అన్నారు. ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కడుతుంటే, స్థానిక రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నరని అన్నారు. అనుమతులు లేవని చెప్తూనే వారి అక్రమ నిర్మాణాలకు లోపాయికారంగా సహకారం చేస్తున్నారని అన్నారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసుకొని కొనుగోలు అమ్మకాలకు పాల్పడుతున్నారని వారి అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని పట్టణంలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని నిర్మాణాలను తొలగించాలని, అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ భూములు గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా కాకుండా చూస్తానని, విచారణకు అదనపు కలెక్టర్‌ని పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# పంచాయితీ అభివృద్ధికి రేణుకా చౌదరి హామీ

### రేణుకా కు స్వాగతం పలికిన గుర్రం

**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త**





రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి తల్లాడ మండలం పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం వచ్చిన ఆమెకు సూర్యపేటలో స్వాగతం పలికి, ర్యాలీగా తరలివచ్చారు. రేణుకాచౌదరికి ముఖ్య అనుచరుడిగా ఉన్న గుర్రం శ్రీనివాసరావు పినపాక పంచాయితీలో పలు సమస్యలను పరిష్కరించి తన కోటా క్రింద నిధులు మంజూరు చేయాలని కోరారు. పినపాకతో పాటు కొత్త వెంకటగిరి పంచాయితీకి కూడా నిధులు మంజూరు చేయాలని రేణుకా చౌదరికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్నారని రాజ్యసభ ఎంపి కోటా నుండి తమకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు విడుదల చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వైరా మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు మానుకొండ రాధాకిషోర్, దీవెల కృష్ణయ్య, కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త**

ఆశ వర్కర్ల పెండింగ్ బకాయిలను చెల్లించాలని సోమవారం తల్లాడ మండల ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశావర్కర్ల సమస్యలను వారిని పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, వారి ఉద్యోగాలను





పర్మినెంట్ చేయాలని, సెలవు రోజులలో వేతనంతో కూడిన పనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. సరైన న్యాయం జరగని పక్షంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పిలుపునిచ్చి అసెంబ్లిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వైద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు టి. రాణి, జి. దేవకరుణ, పి. నాగమణి, జే. శాంతమ్మ, బి. శ్యామల, పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

## స్టోన్ క్రషర్ అనుమతులు రద్దు చేయాలి

**శాయంపేట, మార్చి 16,(ప్రభాతవార్త):**



శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాని అనుమతులు రద్దు చేయడంతో పాటు కొత్త క్రషర్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వొద్దని పత్తిపాక గ్రామ ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుడుం రాజు, వార్డు సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. క్రషర్ నుంచి వెలువడుతున్న దుమ్ము, శబ్ద కాలుష్యం వల్ల గ్రామస్తులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్లాస్టింగ్‌ల కారణంగా ఇళ్లకు పగుళ్లు పడుతున్నాయని, పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మూసి ప్రక్షాళనను అడ్డుకోవడం రాజకీయ లబ్ధి కోసమే

**పరకాల మార్చి 16 (ప్రభాతవార్త**



)మూసి ప్రక్షాళనను అడ్డుకోవడం రాజకీయ లబ్ధి కోసమే కేటీఆర్, హరీశ్ రావులు, మూసి అభివృద్ధి అడ్డుకుంటున్న అభివృద్ధి నిరోధకులని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నది ప్రక్షాళన చేసి ప్రజలకు కొత్త జీవితాన్ని ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. వర్షాలకు మూసీనది ఉగ్ర రూపంతో వరద నీటి ఇబ్బందులను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. దీనిని అడ్డుకోవాలని చూడడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనం అన్నారు. బాధ్యతగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డిని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మడం లాంటిదని పేర్కొన్నారు. మూసీప్రక్షాళన పనులు పూర్తి అయితే కేసీఆర్ కుటుంబానికి, వారి పార్టీకిపుట్టగతులు ఉండవని చెప్పారు. వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనతో కేటీఆర్, హరీశ్ రావులు దిగజారి అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని మండిపడ్డారు. తామేం పాపం చేశామని ఫ్లోరోసిస్ వ్యాధితో నరకం అనుభవించాలంటూ నల్గొండ, హైదరాబాద్ ప్రజలు బాధపడుతున్నారని, దీనికి కేటీఆర్, హరీశ్ రావులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలకు ప్రజల ఓట్లు కావాలి తప్ప వారి బాధలు పట్టవా అని నిలదీశారు. తమ రాజకీయ స్వార్థం కోసం మూసీ ప్రక్షాళనను అడ్డుకునే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యవంతమైన జీవితం కోసం చేస్తున్న అభివృద్ధికి కేటీఆర్, హరీశ్ లు అడ్డుపడితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## భూమి పూజలో పాల్గొన్న కౌన్సిలర్లు

**పరకాల మార్చి 16 (ప్రభాతవార్త**

)పట్టణంలో నూతన గృహ భూమి పూజ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని 12వ వార్డు పరిధిలో కళాకారుడు, గాయకుడు బండి సమ్మయ్య నూతన గృహ భూమి పూజ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పరకాల మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్, 21వ వార్డు కౌన్సిలర్ సుధమల్ల రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సమ్మయ్య కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్. కాంగ్రెస్ పార్టీ నాయకుడు చందుపట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.



## అసత్య వార్తలపై మండిపడ్డ మైలారం రైతులు

**శాయంపేట, మార్చి 16,(ప్రభాతవార్త):**

శాయంపేట మండలం మైలారం గ్రామంలో కోస్టల్ పనుల వల్ల భూములు కోల్పోయిన రైతులు ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త కథనాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం మైలారం గ్రామ రైతులు విలేకరులతో మాట్లాడుతూ కోస్టల్ పనుల సమయంలో భూములను లీజుకు తీసుకుంటామని చెప్పి మోసం చేసి సాగు లేకుండా చేశారని తెలిపారు. ప్రస్తుతం భూముల్లో వేసిన మట్టిని తొలగించి తిరిగి సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. విలేకరులు వేధించారని, డబ్బులు వసూలు చేశారని వచ్చిన వార్తలు పూర్తిగా అసత్యమని రైతులు స్పష్టం చేశారు. తమ వద్దకు ఎవరూ డబ్బులు అడగలేదని, తాము కూడా ఎవరికి డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య కథనాలు ప్రచురించడం బాధ్యతారాహిత్యమని రైతులు మండిపడ్డారు. ఇలాంటి అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు.

## వేముల నాగరాజును పరామర్శించిన ప్రెస్ అకాడమీ చైర్మన్



**హనుమకొండ బ్యూరో : మార్చి 16(ప్రభాతవార్త):**

ా)మోకాలు గాయంతో చికిత్స పొందుతూ హనుమకొండలోని స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజును తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కే శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. హన్మకొండ రామ్ నగర్ లోని నాగరాజు నివాసానికి చేరుకున్న ఆయన, నాగరాజు ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ ధైర్యం చెప్పారు. గాయం మానటానికి మరి కొంతకాలం పడుతుందని, అప్పటివరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు నాగరాజు శ్రీనివాసరెడ్డికి వివరించారు. త్వరలోనే పూర్తిగా కోలుకుని రోజువారి పనిలో నిమగ్నం కావాలని శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## బైరన్ పల్లి లో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్నం

**హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.**

బైరన్ పల్లి లో సోమవారం కోలా నాగరాజు ఇల్లు, మధ్యాహ్నం గంటల ప్రాంతంలో కరెంటు షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్నం కావడం తో తో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. బీరువాలో ఉన్న డబ్బులు మూడున్నర లక్షల రూపాయలు ,బంగారం తులం, వెండి తులం భూమి పత్రాలు, సర్వస్వం కోల్పోయి దుఃఖంలో ఉంది కావున ప్రభుత్వ వెంటనే ఆదుకోని న్యాయం చేయాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్, స్థానిక సర్పంచి కల్లెబోయిన సురేందర్ లు డిమాండ్ చేశారు. టిఆర్ఎస్వి కేయూ ఇన్చార్జి జెట్టి రాజేందర్ కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బొల్లు స్వామి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేవేందర్ రెడ్డి ఎల్లయ్య రంజిత్ మోహన్ తదితరులు ఉన్నారు.

## గౌడ కులస్తుల కులదైవం రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం

**ఆత్మకూరు ప్రభాతవార్త, మార్చి 16:**

రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహం ఉంటేనే ప్రతి పనిలో విజయం వరిస్తుందని సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజు గౌడ కులస్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మంగళహారతులు, మేళతాళాలు, డప్పు చప్పులతో అమ్మవారిని పూజించారు. భక్తులు ఇంటింటి నుంచి నీటి బిందెలు, పంచామృతాలు తీసుకువచ్చి కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ దేవతలకు వేదమంత్రాల మధ్య విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అనుగ్రహంతో పాడి పంటలు బాగుండటంతో పాటు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించామని తెలిపారు. ఈ ఉత్సవాలు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ తడక రాజనారాయణ గౌడ్, గౌడ సంఘం పెద్దలు, గౌడ కులస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కిట్స్ లో మోడల్ యునైటెడ్ నేషన్స్ కిట్స్‌మన్ 9.వీ

**హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.**



హసన్ పర్తి మండల కేంద్రంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం లిటరరీ ,ఎక్స్ట్రా మ్యూరల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ !! సైన్స్ వరంగల్ (కిట్స్ డబ్ల్యు)చే నిర్వహించబడుతున్న మోడల్ యునైటెడ్ నేషన్స్ 9.వీ :కిట్స్ మన్ 2026 ఐక్యరాజ్యసమితి మూడు రోజుల అకడమిక్ సిమ్యులేషన్, ఇక్కడ విద్యార్థులు వివిధ దేశాల నుండి ప్రతినిధుల పాత్రను పోషిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి తెలిపాడు. వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు జాతీయ,రాష్ట్ర స్థాయి విధానాలు వారికి కేటాయించిన దేశం దృక్కోణాలతో పాటు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమానికి అతిథిగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇది 2026 మార్చి 16 నుండి 18 వరకు సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ మరియు ఆడిటోరియం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని వివిధ వేదికలలో గొప్పగా అంతర్జాతీయ స్థాయి లో నిర్వహించబడుతుంది అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా అతిథి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఐక్యత ,స్థిరమైన దౌత్యంపై లోతైన పరిశోధన చేసే పనిని విద్యార్థులకు అప్పగించారని అన్నారు. ఈ రకమైన పరిశోధన సాధారణ విద్యార్థి స్థాయిని దాటి వెళ్లి ఉన్నత స్థాయి తరగతుల కఠినతకు సిద్ధంగా ఉందని చూపిస్తుంది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ( హెచ్ ఆర్ సి ) తెలంగాణ అసెంబ్లీతో సహా 4 కిట్స్ మన్ కమిటీలు ఉన్నాయని ఆయన హైలైట్ చేశారు. కమిటీలు ప్రతినిధులకు తమ పరిశోధనలను నాణ్యమైన విద్యాశైలి రచనలోకి ఎలా అనువదించాలో చూపించాయి. ప్రతి కమిటీలో, ప్రతినిధులు తమ సహచరులతో పాటు తీర్మానాలు లేదా ఆదేశాలను రూపొందించడం, స్థిరంగా వారి స్వంత రచనా శైలిపై బలమైన పట్టును పెంపొందించుకోవడం వంటి పనులను కూడా అప్పగించారు. పబ్లిక్ స్పీకింగ్ మన్ భూభాగంతో సహజంగా వస్తుంది మరియు నేటి మన్ కమిటీలో, విద్యార్థులు తమ పబ్లిక్ స్పీకింగ్ ,డిబేట్ సామర్థ్యాలను సాధన చేయడానికి మెరుగుపరచడానికి అనేక అవకాశాలను కలిగి ఉన్నారని తెలిపాడు.

ఈ కార్యక్రమంలో, లిటరరీ !! ఎక్స్ట్రామ్యూరల్ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డబ్ల్యూ. గ్రేస్ శాంతి, డాక్టర్ డి. ప్రభాకర చారి, సాయి సుమంత్, సాయి సాత్విక్, శ్రీకేతన్ మరియు బృందం, అన్ని డీన్‌లు, అన్ని అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు 360 మందికి పైగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు రమణా రెడ్డి సంస్కరణ సభ

**భీమదేవరపల్లి:మార్చి 16(ప్రభాత వార్త**

):ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసే గొప్ప వృత్తి పాత్రికేయ వృత్తి అని, అటువంటి వృత్తిలో నిబద్ధతతో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు రమణారెడ్డి సమాజానికి మార్గదర్శి సంస్మరణ సభ భీమదేవరపల్లి ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సోమవారం హనువ ుకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ పాత్రికేయుడు రమణారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. రమణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాత్రికేయ వృత్తి అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజానికి సేవ చేయడమని అన్నారు. రమణారెడ్డి తన జీవితాంతం నిజాయితీతో పనిచేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రమణారెడ్డి మరణం పాత్రికేయ రంగానికే కాకుండా, ఆయనను ప్రేమించే ప్రతి ఒక్కరికీ తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నవారిని ప్రోత్సహిస్తూ, పెద్దవారిని గౌరవిస్తూ అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తిత్వం ఆయనదని, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి పాత్రికేయుల గౌరవ అధ్యక్షులు అజయ్ కుమార్, పి.వి. మదన్ మోహన్, డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ , ముల్కనూర్ వంగర ఎస్సైలు రాజు ,దివ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగురి రాజు ,ఆదరి రవీందర్ ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ పృథ్వీరాజ్ ,వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, తదితరు పాల్గొన్నారు.

